

16వ పేజీలో...

## భారత రాజ్యాంగాన్ని మార్చటమే బీజేపీ లక్ష్యం

-జిల్లా స్థాయి ప్లీనరీలో సిపిఎం రాష్ట్రకార్యదర్శి 'తమ్మినేని'


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 17, జులై 2024 16 పేజీలు


# నేడు తొలి ఏకాదశి



**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోనున్నారు. ఆషాడమాసంలో పౌర్ణమి ముందు వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు. మోక్షాన్ని ప్రసాదించే ఏకాదశని పేర్కొంటారు.హిందూ సాంప్రదాయంలో పరమ పవిత్రమైన తిథి.శ్రీ మహా విష్ణువు పాలసముద్రంలో శేషతల్పంపై శయనించే రోజు కాబట్టి ఈ రోజును శయన ఏకాదశి అని పురాణాలు చెబుతున్నాయి.

ఖగోళపరంగా చూస్తే ఈ రోజు దాకా ఉత్తర దిశగా వాలి కనిపించే సూర్యుడు ఒకింత దక్షిణ దిశగా వాలినట్లు కనిపిస్తాడు. సూర్యుడు అంటే ప్రత్యక్ష నారాయణుడు. అందువల్ల కూడా మన పూర్వులు ఈ రోజును శయనైకాదశిగా వ్యవహరించి ఉండోచ్చని పండితుల అభిప్రాయం. సంవత్సంలో వచ్చే 24 ఏకాదశుల్లో మొదటిది అత్యంత శ్రేష్టమైనది. పురాణ గాథల ప్రకారం యమబటులు తమ దుందుభుల కోసం చర్మం కావాలని

2వ పేజీలో...

# భద్రాద్రికి గోదావరి ముప్పు..!



-13.8 అడుగుల వద్ద గోదావరి

-నిలిచిన పాపికొండల విహార యాత్ర

-ఏజెన్సీకి తుఫాన్ ఎఫెక్ట్

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం నిలకడగా ఉంది. గత రెండు రోజులుగా గోదావరి పెరుగుతూ .. తగ్గుతూ దోబూచులాడుతుంది. మంగళవారం సాయంత్రం 7 గంటల సమయానికి భద్రాచలం వద్ద గోదావరి 13.8 అడుగుల వద్ద నిలకడగా ఉంది. ఈ నెల 12వ తేదీన 14.5 అడుగుల వరకు చేరి గోదావరి పెరిగే అవకాశం కనిపించినప్పటికి అనంతరం తగ్గుముఖం పట్టింది. గత రెండు వారాలుగా ఏజెన్సీలో వర్షాలు బాగానే కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి.

చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి వరద నీరు చేరుకుంటోంది. దీంతో నీటిమట్టం పెరుగుతోంది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని ప్రాజెక్టులోకి కూడా వరద నీరు పెరిగింది. ఇదిలా ఉండగా ... వరదలు పెరుగుతున్న నేపథ్యంలో ఏపీలో పాపికొండల విహార యాత్రకు బ్రేక్ పడింది. ఈ నెల 14 నుంచి పాపికొండల విహారయాత్ర నిలిచిపోయింది. వరదలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ విహార యాత్రను నిలిపివేస్తున్నట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. దీంతో భద్రాచలం పట్టణంలో పాపికొండలకు సంబంధించి టిక్కెట్ల విక్రయం ఆపేశారు.

2వ పేజీలో...



# కల్తీ మొక్కల కల్లోలం

## ముల్కలపల్లిలో పెద్దఎత్తున హాఫ్‌టైప్ ప్లాంట్స్

## పొగళ్ళపల్లి పామాయిల్ రైతుకి భారీ నష్టం

## నాలుగేళ్ళ తర్వాత బయటపడ్డ భాగోతం



**ముల్కలపల్లి : ప్రభాతవార్త** కల్తీ పామాయిల్ మొక్కల కల్లోలం కొనసాగుతూనే ఉంది. ఈ సంక్షోభానికి సంబంధించి ప్రభాతవార్త ఇంతకుముందు ఎన్నో కథనాలను సమాజంముందుంచిన విషయం పాఠకులకు విదితమే. ఇదే క్రమంలో ముల్కలపల్లి మండలంలోనూ పెద్దఎత్తున నపుంసక మొక్కల భాగోతం వీధిన పడింది.

16వ పేజీలో...

# గోదావరి ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి



2వ పేజీలో...

-ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలి

-ప్రత్యేక జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

-భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు

-జాతీయ విపత్తుల స్పందనదళం, పోలీసు అధికారులతో సమావేశం అయిన ఆర్డీవో

**భద్రాచలం, ప్రభాతవార్త :** గోదావరి వరదల సమయంలో ముంపునకు గురయ్యే మండలాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి, ప్రాణనష్టం జరగకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి

# నేడు తొలి ఏకాదశి

**(మొదటి పేజీ తరువాయి..)**

కోరారు. చాతుర్మాస్య,గోపద్మ వ్రతాలు ఆచరించని వారి భార్యల నుంచి ఆది తెమ్మని ఆయన తన దూతల్ని మరో రకంగా చూస్తే పంపించాడదు .నారదుడి ద్వారా విషయం తెలుసుకున్న శ్రీకృష్ణుడు ద్వారక లోని స్త్రీలందరితోనూ ఆ వ్రతం చేయించాడని ప్రతీతి.గంగ వంటి తీర్థం ,తల్లి వంటి గురువు ,విష్ణువు వంటి దైవం, నిరాహారం వంటి తపం,కీర్తి వంటి ధనం ,జ్ఞానం వంటి లాభం ,ధర్మం వంటి తండ్రి, వివేకం వంటి బంధువు,ఏకాదశి వంటి వ్రతం లేవని భవిష్య,స్కంద పురాణాలు తెలియజేస్తున్నాయి.తొలి ఏకాదశి వచ్చిందంటే ఇక వరుసగా పండుగలు వస్తాయన్న మాటే.అప్పటికి రెండు నెలలుగా ఎలాంటి పండుగలు లేక బోసిపోయిన ఇళ్ళకి కొత్త కళ వస్తుంది.ఈ ఏకాదశి ప్రారంభంతో వెంటనే గురుపూర్ణిమ వస్తుంది. ఆషాడం వెళ్ళగానే శ్రావణమాసం నోములు,వ్రతాలు తరువాత వినాయకచవితి,ఆపై దసరా, దీపావళి,సంక్రాంతి,శివరాత్రి పండుగలు వరుసగా వస్తాయి.

ఈ రోజున ఏకాదశి వ్రతం చేసి విష్ణువును పూజించడం ఆచారంగా పాటిస్తారు .భక్తులు చాలా ప్రాంతాల్లో తొలి ఏకాదశి నాడు గోపద్మ వ్రతం చేస్తారు.అంటే గోవును పవిత్రంగా పూజిస్తారు. ఈ నాలుగు నెలలు వర్షాకాలం కాబట్టి పశువుల కొట్టాలను శుభ్రం చేసి వాటికి ఎలాంటి అనారోగ్యం రాకుండా కాపాడుకునే ప్రయత్నం ఇది.అలాగే ఈ నెల బహుళంలో వచ్చే ఏకాదశిని పాపనాశిని ఏకాదశి అంటారు.ఆ రోజు విష్ణువును పూజించి ఏకాదశి వ్రతం చేస్తే జన్మజన్మల పాపాలు నశిస్తాయని నమ్మకం.జొన్న పేలాలు బెల్లం కలిపి దంచి సత్తుపిండిని ఆరగిస్తారు. తొలి ఏకాదశి పర్వదినాన నగరంలోని రంగనాయక గుట్టలోని శ్రీలక్ష్మీరంగనాథ స్వామి దేవస్థానంలో అభిషేకాలు,సుదర్శనయాగం, శాస్త్ర దీపాలంకరణ సేవలు. అదేవిధంగా కాల్వోడ్డులోని శ్రీవీరాంజనేయ స్వామి దేవాలయంలో లక్ష మల్లెలతో అర్చన,సత్యనారాయణ స్వామికి అభిషేకాలు నిర్వహిస్తారు. వెంకటేశ్వరస్వామి దేవాలయం, లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలలో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.





# నిఘా నేత్రాల నీడలో భద్రాద్రి

**-ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ చొరవతో సీసీ కెమెరాల ఏర్పాటు**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని పలుప్రధాన కూడళ్ళలో ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ చొరవతో దాదాపు 25 సీసీ కెమెరాలను మంగళవారం సాయంత్రం బిగించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ మాట్లాడుతూ .. సీసీ కెమెరాల వలన క్రైమ్ రేట్ తగ్గుతుందని, ఏదైనా ప్రమాదం జరిగినా, ట్రాఫిక్ అంతరాయం కలిగిన వీటి ద్వారా వెనువెంటనే పరిష్కారానికిమార్గగనం సుగమం అవుతుందని తెలిపారు. సీసీ కెమెరాల ఆధారంగా ట్రాఫిక్ రూల్స్ ను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.

# భద్రాద్రికి గోదావరి ముప్పు ...!

**(మొదటి పేజీ తరువాయి..)**

వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వస్తున్న భక్తులు భద్రాద్రి రాముడిని దర్శించుకుని తమ ఇండ్లకు తిరుగుముఖం పడుతున్నారు. ఈ నెల 19 నుంచి తుఫాన్ ప్రమాదం పొంచి ఉందని, వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసిన విషయం విధితమే. ఈ క్రమంలో భద్రాచలం ఏజెన్సీకు వరద ముప్పు పొంచి ఉంది. ప్రతి యేటా జూలై, ఆగష్టు నెలలో వరదలు భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతాన్ని ముంచెత్తుతూ ఉంటాయి. ప్రతి ఏడాది స్థానికులు పదరాని పాట్లు పడుతున్నారు. భద్రాచలం వద్ద నూతన కరకట్ట నిర్మాణం సాగుతున్నప్పటికి ఆ పనులు ఇంకా పూర్తి కాలేదు. పెద్ద వరదలు వస్తే మరొకసారి భద్రాచలం పట్టణం ముంపుకు గురయ్యే అవకాశం లేకపోలేదు. జిల్లా అధికార యంత్రాంగం కరకట్ట స్లూయిస్ల పైన దృష్టి సారించాల్సిన అవసరం నెలకొని ఉంది. రెండేండ్ల క్రితం వచ్చిన పెద్ద వరదలు భద్రాచలం పట్టణాన్ని అతలాకుతలం చేసిన విషయం విధితమే. అప్పుడు మోటార్లు సరిగా పనిచేయక స్లూయిస్లు లీక్ అయ్యి వరద నీరు పట్టణాన్ని ముంచెత్తింది. ఈ సారైనా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అయితే కాస్త అయినా వరద నీరు పట్టణంలోకి నిరోధించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే జిల్లా అధికార యంత్రాంగం వరద సమీక్షా సమావేశాలు నిర్వహించారు.

ముఖ్యంగా ఆగష్టు నెల వస్తే గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఆందోళనకు లోనవుతుంటారు. గత వరద రికార్డులను పరిశీలించినట్లైతే ఆగష్టు నెలలో పెద్ద ఎత్తున వరదలు వచ్చాయి. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో భద్రాచలం పట్టణాన్ని వరదల నుంచి కాపాడేందుకు రూ.1000 కోట్లు ప్రకటించినప్పటికి అవి అమలుకు నోచుకోలేదు. ఎట్టకేలకు కరకట్ట పొడిగింపుకు నిధులు మంజూరు అయ్యి పనులు ప్రారంభం కావడంతో కాస్త అయినా స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే భద్రాచలం గోదావరికి బ్రిడ్జి అవతల సారపాక ప్రాంతంలో కరకట్ట నిర్మాణం చేపట్టాలని అక్కడి ప్రజలు యేండ్ల తరబడి కోరుతున్నప్పటికి అది ఆచరణకు నోచుకోవడం లేదు.

దీంతో చిన్నపాటి గోదావరి వరదలకే బూర్గంపహాడ్ మండలం జలమయం అవుతోంది. స్థానికుల ఆకాంక్షను ప్రభుత్వం గుర్తించాలని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రూ.2లక్షలను వరకు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఈ నెల 18వ తేదీన రూ.1లక్ష వరకు రుణమాఫీ చేస్తామని తీసుకున్న నిర్ణయం ఒక చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బత్తుల శోభన్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని, అరకొరగా అమలు చేసి చేతులు దులుపుకున్నారని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారని అన్నారు. రుణమాఫీ చేయాలనే సంచలనం నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు దుమ్ముగూడెం మండల రైతుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

# గోదావరి ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

గోదావరి ముంపు ప్రాంతాలలో విధులు నిర్వహించే అధికారులు తీసుకోవాల్సిన ప్రత్యేక జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు అన్నారు. మంగళవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల స్పందన దళం సారధ్యంలో గోదావరి వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏడు మండలాల తహసీల్దార్లు, సెక్టరల్ అధికారులు పోలీసు శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ .. గోదావరి వరదలకు ముంపునకు గురయ్యే మండలాలు, గ్రామాలలో వరదలు ఎక్కువైనప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి జాతీయ విపత్తుల స్పందన దళం తరుపున ఏడు మండలాలలో విధులు నిర్వహించే వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, అప్రమత్తంగా ఉండడానికి అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజలను వరద తాకిడికి గురికాకుండా చూడడానికి ఈ అవగాహన సదస్సులో సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. గోదావరి వరదలు గ్రామాలలో రాకముందే ముందు జాగ్రత్త చర్యగా తీసుకోవాల్సిన కార్యాచరణ, వరదలలో గ్రామాలు మునిగితే తీసుకోవాల్సిన చర్యలపై ఈ విపత్తుల దళం అధికారులకు సహాయ సహకారాలు అందిస్తారని ఆయన అన్నారు. వరద తాకిడికి గురయ్యే మండలాలలో ఈ అవగాహన సదస్సులు నిర్వహించడానికి సంబంధిత తహసీల్దార్లు, ప్రత్యేక తేదీలు కేటాయించి గోదావరి వరదల విధులకు కేటాయించిన సిబ్బందిని ఎవరైనా సదస్సులో పాల్గొనే విధంగా చూడాలని ఆయన అన్నారు. ప్రజలు కానీ, పశుసంపద కానీ వరదల వల్ల నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నందున తప్పనిసరిగా జాతీయ విపత్తుల స్పందన దళం నిర్వహించే అవగాహన సదస్సులో వారు ఇచ్చే సలహాలు, సూచనలను తూచా తప్పకుండా పాటించి, మన యొక్క విధులను సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ విపత్తుల స్పందన దళం కమాండర్ భూపేందర్, ఏడు మండలాల తహసీల్దార్లు, సీఐలు, ఎస్సైలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుద్ధ్యం..

**-కంపుకొడుతున్న వీధులు**
**-జనావాసాల్లోనికి క్రిమికీటకాలు**
**-విషజ్వరాల పాలవుతున్న ప్రజలు**
**-జాడలేని ప్రత్యేకాధికారి**

**సారపాక, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో పారిశుద్ధ్యం పడకేసింది. ఎటు చూసినా చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. ఒక పక్క ఆషాడ మాసం ప్రారంభం కావడంతో ఈగలు విపరీతంగా పెరిగాయి. అదేవిధంగా దోమలు, క్రిమికీటకాలు స్వైరవిహారం చేస్తున్నాయి. అనేకచోట్ల పందులు, కుక్కలు మృతిచెందిన సంఘటనలు సైతం విధితమే. దీంతో ప్రజలు రోడ్లపై అడుగు పెట్టలేని దుస్థితి దాపురించింది. పారిశుద్ధ్యంలో అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే ప్రధాన రహదారులు సైతం ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీలు మొత్తం మురుగు నీళ్లతో నిండిపోయి రోడ్లపైకి చేరుతున్నాయి. అదేవిధంగా వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సారపాక, తాళ్ళగొమ్మూరు,



కోయగూడెం పంచాయతీపరిధిలో చెట్టు కొత (ట్రీకటింగ్) కార్యక్రమం చేసి పది రోజులు కావస్తున్నా సదరు పంచాయతీ సిబ్బంది రోడ్లను ఇప్పటి వరకు శుభ్రపరచకుండా ఉండడంతో రోడ్లకు ఇరువైపులా చెత్త పేరుకుపోయ దుర్వాసన వెదజల్లుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. కొట్టిన చెట్టుకొమ్మలు పక్కనే ఉన్న డ్రైనేజీలో పడి మురుగు నీటితో చెత్త పేరుకుపోయి దోమలు విజృంభిస్తున్నాయని, దీంతో గ్రామస్తులు జ్వరాల భారిన పడుతున్నామని వాపోతున్నారు. విషజ్వరాల కారణంగా ఇటీవల ఓ యువకుడు మృతిచెందిన విషయం విధితమే.

**-జాడలేని ప్రత్యేకాధికారి**

ఇటీవల కాలంలో పంచాయతీ సర్పంచ్ల పదవి కాలం ముగియడంతో పంచాయతీ నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం పంచాయతీ ప్రత్యేకాధికారులను నియమించి నిర్వహణ బాధ్యతలను అప్పగించింది. కాగా వర్షాకాలం మొదలు కాగానే మునుపెన్నడూ డ్రైనేజీ క్లీనింగ్, లార్వా నిరోధక రసాయనాలు చల్లడం, బ్లీచింగ్ చల్లడం లాంటి పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సిన ప్రత్యేక అధికారి నేటికి జాడలేరని సదరు పంచాయతీ ప్రజలు మండిపడుతున్నారు. కావున సంబంధిత అధికారులు



స్పందించి ప్రత్యేకాధికారి విధులను ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వర్షాకాలం నేపథ్యంలో వర్షాలు బాగా కురిసి వీధులన్నీ బురదమయం, బురదల కారణంగా దోమల స్వైరవిహారం చేస్తుంటాయి కనుక ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# నేడే తొలి ఏకాదశి...విశిష్టత

## ఆనందంతో పాటు ఆరోగ్యం

*వైరా,జులై16,ప్రభాతవార్త:*

హిందువులు తొలి పండుగ తొలి ఏకాదశి. ఈ పర్వదినంతోనే మన పండుగలు మొదలవుతాయి. వరుసగా వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి పండుగలు వసానయి. హైందవ సంస్కృతిలో తొలి ఏకాదశికి విశేష స్థానం ఉంది. దీనిని శయనైకాదశి అని హహరి వాసరంపేలాల పండుగ అని కూడా పిలుస్తారు. తొలి ఏకాదశి సందర్భంగా ఈ పండుగ విశిష్టత పూజా విధానం గురించి తెలుసుకుందాం. ఒక ఏడాదిలో 24 ఏకాదశులు వస్తాయి. వీటిలో ఆషాడ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిగా పిలుస్తారు. పురాణాల ప్రకారం శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై నాలుగు నెలల పాటు శయనిస్తాడు. అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే ప్రబోధిని ఏకాదశి ఆయన తిరిగి మేల్కొంటాడు. ఈ నాలుగు నెలలను చాతుర్మాసాలుగా వ్యవహరిస్తారు. తొలి ఏకాదశి నుంచి నాలులు నెలల పాటు చాతుర్మా సదీక్షను ఆచరిస్తారు. ఈ నాలుగు నెలలు స్వామి వారు పాతాళ లోకంలో బలి చక్రవరినత వద్ద ఉండి కార్తీక పౌర్ణమి నాడు తిరిగి వస్తాడని పురాణగాథ, ఒకటి ప్రాచురనయంలో ఉంది. ఉత్తరాయణంలో కంటే దక్షిణాయనంలో పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. వాతావరణంలో మార్పులు అధికంగా పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. వాతావరణంలో మార్పులు అధికంగా సంభవించే కాలం కూడా ఇదే. కాబట్టి ఈకాలంలో ఆరోగ్య పరిరక్షణా నియమాలు ఆచరించాలి. అందువలన ఈ కాలంలో పెద్దలు వ్రతాలు పూజలు ఆచరించాలని నిర్దేశించారు. అంటే తొలి ఏకాదశి ఉపవాస దీక్ష ఆరోగ్యపరంగాను మనకు మేలు చేస్తుందన్న మాట. కృతయుగంలో మురాసురుడనే రాక్షసుడు బ్రహ్మ వరంతో దేవతలనురుషులను హింసించాడని మరో కథ ప్రాచురనయంలో ఉంది. ఆ



రాక్షసుడితో శ్రీమహావిష్ణువు వెయ్యేళ్ల పోరాడి అలసిపోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా శ్రీహరి శరీరం నుంచి ఓ కన్య ఆవిర్భవించి ఆ రాక్షసుడిని అంతం చేసిందట. ఇందుకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఆ కన్యను వరం కోరుకోమనగా తాను విష్ణుప్రియగా లోకం చేత పూజలు అందుకోవాలని కోరుకుందట. నాటి నుంచి ఆమె ఏకాదశి తిథిగా వ్యవహారంలోకి వచ్చింది. అప్పటి నుంచి సాధవులు, భక్తులు, ఏకాదశి వ్రతం ఆచరించి విష్ణు సాయిజ్యం పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అంబరీషుడు, మాంధాత తదితర పురాణ పురుషులు ఏకాదశి వ్రతాన్ని ఆచరించినట్లు రుషులు చెబుతారు.

### ఏకాదశి పర్వదినాన ఏం చేయాలి

ఏకాదశి రోజున ఉపవాసం ఉండాలి. ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. ఈ సమయంలో విష్ణుసహస్రనామ పారాయణ, విష్ణుమూర్తికి



సంబంధించిన భాగవతాన్ని చదువుకోవడం లాంటివి చేయాలి. మరుసటి రోజైన ద్వాదశి నాడు సమీపంలోని దేవాలయాలకు వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. తొలి ఏకాదశి రోజున ఆవులను పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని చెబుతారు. తొలి ఏకాదశి నాడు పేలాల పిండిని తప్పక తినాలని పెద్దలు చెబుతారు. పేలాలు పితృదేవతలకు ఎంతో ఇష్టమైనవి. అంతేకాకఉండా మనకు జన్మనిచ్చిన పూర్వీకులను పండుగ రోజున గుర్తు చేసుకోవడం మన బాధ్యత. వాతావరణ పరిస్థితుల్లో మార్పు వచ్చే కాలం కాబట్టి మన శరీరం ఆరోగ్యపరంగా అనేక మార్పులకు లోనవుతుంది. గ్రీష్మ రుతువు ముగిసిన తర్వాత వర్ష రుతువు ప్రారంభమయ్యే కాలంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈ సమయంలో శరీరానికి పేలాల పిండి వేడిని కలుగజేస్తుంది. అందువలన ఈ రోజున ఆలయాల్లో, ఇళ్ళలో పేలాల పిండిని ప్రసాదంగా పంచడం ఆనవాయితీగా వస్తుంది.

## నేరాలు-దారుణాలు

## యువకుడిపై కత్తితో దాడి- పరిస్థితి విషమం

## మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు

*వేంసూరు,జూలై 16, ప్రభాతవార్త:*



పాత కక్షలు దీష్టిలో పెట్టుకొని యువకుడిపై కత్తితోదాడి చేసిన సంఘటన వేంసూరు మండలం, మర్లపాడు గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తులు , పోలీసుల కథనం ప్రకారం ..... మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన

ఇసంపల్లి సురేష్, పల్లెపోగు సురేష్ బావా,బావమరుదులు కాగా, వీరిద్దరు సత్తుపల్లి నుండి మర్లపాడు గ్రామానికి చేరుకోగా ఓ పథకం ప్రకారం అక్కడే మాటు వేసిన అదే గ్రామానికి చెందిన నడ్డి రవి తన వెంట తెచ్చుకున్న కత్తితో ఇసంపల్లి సురేష్‌పై దాడి చేయడంతో సురేష్ చేయికి తీవ్రగాయమవగా, పక్కనే ఉన్న సురేష్ బావ పల్లెపోగు సురేష్‌న నడ్డి రవిపై బండ రాయితో దాడి చేయగా రవి తలకు బలమైన గాయమైనట్లు స్థానికులు వేంసూరు పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటీన ప్రదేశం వద్దకు వచ్చి గాయపడిన ముగ్గురిని సత్తుపల్లి ఆస్పత్రికి తరలించారు. ఇసంపల్లి సురేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించడం జరిగింది గాయపడిన రవి, పల్లెపోగు సురేష్‌లు సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందున్నారు. ఈ ముగ్గురిపై గతంలో వేంసూరు పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు కావడంతో వీరు పాత కక్షలతోనే దాడి చేసున్నట్లు గ్రామస్తులు తెలిపారు. దాడి జరిగిన సంఘటనపై ఎస్ఐ శాఖమూరి వీరప్రసాద్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## కిష్టారం సొసైటీ ఉపాధ్యక్షులుగా ఈశ్వరి ఎన్నిక



*సత్తుపల్లి, జూలై 16, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కిష్టారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పీఏసిఎస్ ఉపాధ్యక్షులుగా తాటి ఈశ్వరిని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సొసైటీలో సొసైటీ చైర్మన్ మామిళ్లపల్లి కృష్ణయ్యతో పాటు మొత్తం 12 మంది సంఘ సభ్యులున్నారు. ఇప్పటి వరకు ఈ సొసైటీలో ఉన్న మోదుగు పుల్లారావు పై సొసైటీ సభ్యులు జిల్లా ఉన్నతాధికారులు అవిశ్వాస తీర్మాణం పెట్టడంతో ఈ ఎన్నిక ఎప్పుడో జగరాల్సి ఉన్నప్పటికీ ఇటీవల ఎన్నికలు రావడంతో ఇప్పటి వరకు వాయదా పడుతూవచ్చింది. ఈ రోజు కిష్టారం సొసైటీలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్‌లు 12కి గాను సంఘ సభ్యురాలైన తాటి ఈశ్వరి సొసైటీ వైస్ చైర్మన్‌గా తొమ్మిది మంది సభ్యులు మద్దతు ఇవ్వడంతో ఈశ్వరి ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. మోదుగు పుల్లారావుకు మెజార్టీ లేవకపోయేప్పటికి జిల్లా డిసిసిబి డైరెక్టర్ పధవి నుండి కూడా ఆయను వైదలగింపజేసినట్లయింది. సొసైటీ వైస్ చైర్మన్‌గా తాటి ఈశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికవడంతో సొసైటీ డైరెక్టర్లు నరుకుళ్ల అప్పారావు, చింతా లక్ష్మీ నారాయణ, యాతాలకుంట మాజీ సర్పంచ్ తాటి మోహన్‌రావు, మాజీ వైస్ సర్పంచ్ రాంప్రసాద్, యాతాల కుంట కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు ఆమెను ఘనంగా సన్మానించారు.

## నేషనల్ అడ్వాన్స్ లీడర్‌షిప్‌కు ఎన్‌సిపి విద్యార్థి ఎంపిక



*సత్తుపల్లి, జూలై 16, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎన్‌సిసి క్యాడెట్ మెచ్చు ఆదర్స్ తెలంగాణ రాష్ట్రం నుండి నేషనల్ అడ్వాన్స్ లీడర్‌షిప్ క్యాంపుకు ఎన్నికవడం జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుండి ఏకైక విద్యార్థిగా 11 టీమ్ బెటాలియన్ ఖమ్మం జిల్లాకు ఎంపికైనటువంటి మెచ్చు ఆదర్స్‌ను వరిస్సా రాష్ట్రంలోని ఎన్ఐటి రూర్కెలా క్యాంపులో ఈనెల 2వ తేదీ నుండి 13వ తేదీ వరకు 10 రోజుల పాటు క్యాంపులో టీమ్ వర్క్ మరియు టీమ్ బిల్డింగ్ వంటి మొదలైన అంశాలపై అవగాహన పొందిన ప్రతిభకు ప్రశంసాపత్రాన్ని పొందినట్లు ఎన్‌సిసి కేర్ టేకర్ కె.రవి కుమార్ మంగళవారం పేర్కొన్నారు. క్యాంపు విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన ఆదర్స్‌ను కళాశాల ప్రిన్సిపల్ డా. కె. విజయ్ కుమార్ మరియు అధ్యాపక బృంధం అభినందించారు.

## మల్లెలమడుగులో వనమహోత్సవం

*అశ్వాపురం,జులై16,ప్రభాతవార్త.*

వనమహోత్సవం, అమ్మ మాట అంగన్‌వాడీ బాటలో మంగళవారం మల్లెలమడుగు-1 అంగన్‌వాడీ కేంద్రంలో మొక్కలు నాటారు.కేంద్రం ఆవరణలో ప్రజలకు నిత్యం ఉపయోగపడే కరివేపాకు మునగ ఉసిరి చింత మరియు నందివర్ధనం గులాబీ మందార కనకాంబరం పూలమొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వేల్పుల అమృత కార్యదర్శి జ్యోతిరెడ్డి అంగన్‌వాడీ టీచర్ రెడ్డి అరుణ పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక మొహరం

## నేడు మొహరం ఉత్సవాలు



*ఖమ్మం కల్చరల్, జులై 16, ప్రభాతవార్త:*

ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పదోవ మొహరం వేడుకను బుధవారం నాడు జరుపుకోనున్నారు.మొహరం పండుగను తెలుగు ప్రాంతాల్లో పీర్ల పండుగ అంటారు. పీయా తెగ వాళ్ల ఈ పండుగను పాటిస్తారు. దైవప్రవక్త మహమ్మదుగారి మనవళ్ల హసన్, హుసేన్‌ల వీరోచిత ప్రాణ త్యాగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ పీరుల్ని ఊరేగిస్తారు. రక్తంకారేలా ఒళ్లు కోసుకుంటారు. కొరడాలతో కొట్టుకుంటారు. నిప్పుల గండం తొక్కుతారు. పీరుల్ని పీర్లచావడిలో ఉంచుతారు. ఇందులో హిందువులు కూడా ఎక్కువగా పాల్గొంటారు. ఇస్లాంలో ఇలాంటి హేతవులేని విషయాలను మూలం చేసుకునే పండుగలకు స్థానం ఇవ్వరు.

కాబట్టి ఈ పీర్ల పండుగకు వ్యతిరేకంగా పత్వాలు ఉన్నాయి. అందుకే ఈ విషయం నిషిద్ధం అని తెలిసే కొద్ది ఈ పండుగను ఆచరించే ముస్లీంల సంఖ్య తగ్గుతోంది. ఊదు వేయందే పీరు లేవదు ఊదు అంటే సాంబ్రాణి పొగ, పీరీలను దట్టీలు కట్టించి ప్రత్యేకంగా అలంకరించి ఊరేగిస్తారు. ఈ వేడుకల్లో హిందు ముస్లీంలు పాల్గొనడం విశేషం.ఖమ్మంనగరంలో కస్బాబజార్ నిజాంపేట ఇతర ప్రాంతాల్లో ప్రత్యేక పీర్ల సావడిలో ఉంచి సవారీలను బయటకు తీసుకొచ్చి ఊరేగిస్తారు. సవారీల ఊరేగింపు కోలాహాలంగా జరుగుతుంది. పట్టణాలే కాక పల్లెల్లో సైతం పీరిల వేడుకలను ఘనంగా జరుపుకుంటారు.




## నెంబర్ ప్లేట్‌లు లేకుండా తిరిగితే ఉపేక్షించేది లేదు

**-ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



నెంబర్ ప్లేట్‌లు లేకుండా వాహనాలు రోడ్లపై తిరిగితే ఉపేక్షించేది లేదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలో నెంటర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా మధుప్రసాద్ మాట్లాడుతూ .. ట్రాక్టర్‌లకు యజమానులు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్‌లను ఉంచాలని, రేడియం స్టిక్కర్లను అన్ని వైపులా అతికించాలని అన్నారు. ద్విచక్రవాహనాలు, ఆటోలు నెంబర్ ప్లేట్‌లు లేకుండా రోడ్లపై తిరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కార్పెంటర్‌కు ఆర్థిక సహాయం


*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చర్ల గ్రామానికి చెందిన కార్పెంటర్ గడ్డం నాగరాజు అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్య చికిత్సల నిమిత్తం రూ.3600లను ఆ సంఘ అధ్యక్షుడు అనుగోజు నరసింహాచారి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి అప్పారి రాము మాట్లాడుతూ .. యూనియన్‌లో ఏ సభ్యుడికైనా ఆపద వస్తే సభ్యులందరూ ఆదుకోవాలని, వెల్ఫేర్ బోర్డులో ఇన్సూరెన్స్ రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు. కార్మికులకు ఏదైనా ప్రమాదం సంబవిస్తే చికిత్సకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే అందించాలని, అన్ని విధాల అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు బొడ్డోజు శ్రీను, ఉపాధ్యక్షుడు ఇళ్ళ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి చట్లా శ్రీను, కమిటీ మెంబర్ అరటికట్ల రాంబాబు, కడకుదురు హరిబాబు, ఎస్కే షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన మంగళవారం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అలంకరించి అష్టోత్తర శతనామ పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు బైరవభట్ల వెంకటరత్నం మాట్లాడుతూ .. పెళ్ళి కాని వారికి ఆర్ధిక ఇబ్బందులు ఉన్నవారికి, గ్రహ దోషములు ఉన్నవారికి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ప్రదక్షణ, అభిషేకం ఎంతో విశేమని తెలియజేశారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# అర్హులైన పేదలకు డబుల్‌రూం ఇల్లు ఇవ్వాలి

**-ఎమ్మెల్యేకు డా.తెల్లంకు**

**ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వినతి**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*




ఇల్లులేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద కులాల నిరుపేదలకు గత ప్రభుత్వం కట్టించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు అలవాల రాజా, మేకల లతలు మాట్లాడుతూ .. మనుబోతుల చెరువులో ఉన్న ప్రభుత్వ భూమిలో నిరుపేదలుగుడిసెలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తుండగా, అధికారులు వచ్చి మీకు డబుల్‌బెడ్‌రూం ఇస్తామని హామీ ఇచ్చి గుడిసెలను తొలగించడం జరిగిందని, ఇచ్చిన హామీను నెరవేర్చాలని అనేకసార్లు మొరపెట్టుకున్న వినకపోవడంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో ఇచ్చిన హామీ హామీగానే మిగిలిందని, కావున నిరూపయోగంగా ఉన్న డబుల్‌బెడ్‌రూంలను నిరుపేదలకు కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సమస్యను త్వరిత గతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందించిన వారిలో కుమ్మరి వెంకటేశ్వర్లు, ఉంగుటూరు వీరరాఘవ, కొప్పుల తిరుపతి, మంద నరేష్, కొట్టే సాయి, కొచ్చర్ల కుమారి, కొప్పుల నామణి, ఇల్లందుల హేమలత, ఎస్కే సల్మా, ఎస్కే రహిమా, నిర్మలమ్మ, అక్కల సాయిలక్ష్మి, రంగమ్మ, రేవతి, పార్వతి, కృష్ణవేణి, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

**-సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కల్లూరి**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం డివిజన్ సీపీఐ కార్యాలయంలో సీపీఐ పట్టణ నాయకుడు సాధనపల్లి సతీష్ అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ .. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో గత వారం రోజులుగా వర్షాలు బాగా పడుతున్నాయని, ముఖ్యంగా భద్రాచలంలో వర్షాల కారణంగా కాలనీలలో వర్షపు నీరు బాగా చేరి దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, దోమల వల్ల డెంగ్యూ, అనేక విషజ్వరాలు వస్తాయని అధికారులు వెంటనే స్పందించి భద్రాచలం పట్టణంలో హెల్త్ ఎమెర్జెన్సీను ప్రకటించి ప్రతి కాలనీలో హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భద్రాచలం గ్రామపంచాయతీ అధికారులు దృష్టి సారించి ప్రతి కాలనీలో దోమల మందు పిచికారి చేయాలని కోరారు. ఈ సమావేశంలో చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మనసే, కుక్కరేణి అశోక్‌కుమార్, కంభంమెట్టు శ్రీనివాస్, సాగర్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన రాజేష్‌ను మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, పినపాక నియోజకవర్గ నాయకులు బట్టా విజయ్‌గాంధీ, యువజన నాయకులు సుధాకర్‌రెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ కో.ఆర్డినేటర్ దునుకు రాములు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. వారితో పాటు మండల నాయకులు శెనగ కిషోర్, నిమ్మల హరీష్, చిర్రా నాని తదితరులు ఉన్నారు.

## తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ అధ్యక్షుడికి సన్మానం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎస్.అన్వేష్‌రెడ్డిని మంగళవారం దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ముందుగా శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డీ.వెంకటసాంబశివారవు, కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం కిసాన్ సెల్ అధ్యక్షుడు సోడె రాంచిట్టి, డా.మౌలానా, డేగల పుష్పరాజ్, వెంకయ్యచౌదరి, పాయం బుజ్జిబాబు, పాల్గొన్నారు.

## ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



పోడు సాగుదారులందరికి పెండింగ్‌లో ఉన్న హక్కు పత్రాలు ఇవ్వాలని, విస్తీర్ణం తక్కువ పడిన వాటిని సరి చేయడానికి అవకాశం కల్పించాలని, వలస ఆదివాసీలకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఎస్టీ కులం సర్టిఫికేట్ ఇవ్వాలని, పోడు భూములకు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం, సాగునీటి బోర్లు, ఐటిడిఏ భద్రాచలం ద్వారా మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 18న భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఛల్లో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య కోరారు. ఈ సందర్భంగా ముసలమడుగు, ఫేరియిగూడెం, పెద్దబండిరేవు, ములకనాపల్లి, మానుగట్ట తదితర గ్రామాలను పర్యటించి అక్కడ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్‌బాబు, సోయం వీర్రాజు, పాయం లక్ష్మయ్య, మడివి మల్లయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా మండల నూతన కమిటీ ఎన్నిక

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



ఐద్వా మండల మహిళా సంఘం బూర్గంపహాడ్ మహాసభ మంగళవారం సీపీయం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు సీతామహాలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షుడు లీలావతిల సమక్షంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మహిళలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించాలని, ఆరు నెలల పాప దగ్గర నుంచి 60 సంవత్సరాల వయస్సు మీద పడిన వృద్ధుల వరకు లైంగిక వేధింపులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, ఇలాంటి దుర్మార్గమైన నీచులకు శిక్ష పడే వరకు మహిళా పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన, కౌలూరి నాగమణి, బత్తుల ద్రౌపతి, రామ వీరమ్మ, దాసరి పద్మ, టీ.అరుణ పాల్గొన్నారు.

## రుణమాఫీ జీవోను రైతుల రుణమాఫీకి ప్రయోజనకరంగా సవరించాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని ములకపాడులోని వై.ఎస్.భవన్‌లో బొల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన రైతు సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.567 ప్రకారం రైతుల రుణమాఫీకి రైతులకు నిబంధనలకు గల అంశాలను సవరించి రూ.2లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధికలగనున్నట్లు సవరించాల్సిందిగా తెలంగాణ రైతు సంఘాన్ని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా తదితర డిమాండ్‌లను చేశారు. ఇందుకు అనుగుణంగా జీవోను సవరించాలని ఆయన కోరారు. రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీనుబాబు, కోర్స రామిచిట్టి, జిల్లా ముత్యాలరావు, సరియం నాగేశ్వరరావు, నల్లగొర్ల ప్రభాకర్, సరియం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలి

### - అందరూ డ్రైడే ప్రోగ్రాంలో భాగస్వాములు కావాలి





*చంద్రుగొండ, జూలై 16 - ప్రభాతవార్త:*

ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కే.తనూజ అన్నారు. అయ్యన్నపాలెం ఎస్సీ కాలనీలో మంగళవారం నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో ఆమె పాల్గొని పరిశీలించారు. పీహెచ్‌సీ పరిధిలోని అన్ని గ్రామాల్లో డ్రైడే పాటించడం జరుగుతుందని అన్నారు. ఇంటింటికి తిరిగి నిల్వ ఉన్న నీటిని తొలగించడం జరిగిందని, ఖాళీ కొబ్బరిబోండాల్లో, కూలర్లలో, ఇతర ఖాళీ ప్లాస్టిక్ డబ్బాలలో, ఎప్పటికప్పుడు నిల్వ న్న నీరు తొలగించడం జరిగిందని అన్నారు. గ్రామ ప్రజలకు ఎప్పటికప్పుడు తప్పుడు ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, దోమకాటు నుంచి రక్షించుకొని ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల నుంచి కాపాడుకోవాలని అన్నారు. చంద్రుగొండ పంచాయతీ పరిధిలోని అయ్యన్నపాలెం ఎస్సీ కాలనీ గ్రామ ప్రజలకు ముఖ్యంగా ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకండా చూసుకోవాలని అనఆర్నరు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుమతి, పద్మ, పుల్లమ్మ, సిస్టర్లు రాధ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశాలు రుక్మిణి, లక్ష్మి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు



*జూలూరుపాడు, జూలై 16 - ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను కాలరాసే ప్రయత్నం కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిదనదం కావాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం వల్లమల్ల సామేలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల జమలయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అదానీ అంబానీ లాంటి మిత్రులతో కుమ్మక్కై జాతీయ సంపదను దోచి పెట్టేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని, సాధించుకున్న హక్కులను కాలరాసే ప్రయత్నం ఆపాలని విమర్శించారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, గార్లపాటి వీరభద్రం, పత్తిపాటి మహేష్, బుడెన్ పాషా, యోహాను, గార్లపాటి శివకృష్ణ, నల్లగట్ల జమలయ్య, బాపట్ల పూర్ణచందర్‌రావు, వెంకటేశ్వర్లు, కిలారి నరేష్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు లేక జనం అవస్థలు

### - త్వరితగతిన డ్రైన్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

### - రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



*పాల్వంచ, జూలై 16 - ప్రభాతవార్త:*

పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ పట్టణంలో డ్రైనేజీలు లేక జనం అవస్థలు పడుతున్నారని, చిన్నపాటి వర్షానికే మురుగునీరంతా రోడ్లపై ప్రవహించి లోతట్టు ప్రాంతాల్లో చెరువులను తలపించేలా మారుతున్నాయని, వెంటనే డ్రైన్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామిని కలిసి ఆయన కోరారు. శివనగర్, గట్టాయిగూడెంకు చెందిన కేటీపీఎస్ కార్మికులతో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలైన రాతిచెరువు బంజర, శివనగర్ ప్రాంతాల్లో డ్రైన్ల లేకపోవడం వల్ల ఇండ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్నారని, ఎక్కువగా ఆయా ప్రాంతాల్లో కార్మికులు నివసిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో వర్షపాతం ఎక్కువగా ఉండటం వల్ల ప్రాంతాలు జలమయం అయ్యే ప్రమాదం ఉందని, కాలువలలో పూడిక తీయించి వర్షపునీరు నిల్వ లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ మురళీ, కేటీపీఎస్ కార్మికులు పాల్గొన్నారు.

## నేడు పెద్దమ్మతల్లి ఆలయంలో తొలిఏకాదశి పూజలు





*పాల్వంచ టౌన్, జూలై 16 - ప్రభాతవార్త:*

జిల్లాలోని పాల్వంచ మండలం కేశవాపురం - జగన్నాథపురం గ్రామాల మధ్యలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో బుధవారం తొలిఏకాదశిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రజినికుమారి తెలిపారు. ఆలయంలో గోపూజ, అమ్మవారికి అష్టోతనతర కలశాలతో, ఇరు గ్రామాల మహిళలు బిందెలతో తీసుకొచ్చిన జలాలతో అమ్మవారికి అభిషేకాలు ఉంటాయని చెప్పారు. రెండు గ్రామాలకు చెందిన మహిళలు, భకునతలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని కృపకు పాత్రులు కావాలని కోరారు. అదే విధంగా ఈ నెల 21వ తేదీన ఆలయంలో ఛండీహోమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు 9866923261, 6303408458 నంబర్లకు సంప్రదించాలని కోరారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు



*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై16 - ప్రభాతవార్త:*

గర్భస్థ లింగనిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్ అన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం (పీసీపీఎన్‌డీటీ) 1994కి సంబందించిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో చట్టాలను అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలను నిర్వహించిన, సరైన కారణం లేకుండా అబార్షన్ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది. అన్నిరకాల ధృవీకరణ పత్రాలను సమర్పిస్తేనే అనుమతులు ఇవ్వాలని నిర్ణయించారు. విషయాలపై ప్రజల్లో అవగాహనను పెంపొందించేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీహెచ్ వైద్యులు చైతన్య, డా.అనూష, డా.కోరా శ్రీ యాదవ్, అడ్వోకేట్ పార్వతి, డీపీఆర్‌వో అజ్గర్‌హుస్సేన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలి



*జూలూరుపాడు, జూలై 16 - ప్రభాతవార్త:*

రాష్ట్రంలో వ్యవసాయ రుణాలు తీసుకున్న ప్రతీ రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని, ఏదో ఒక వంకతో రుణమాఫీకి రైతులను దూరం చేయాలని ప్రభుత్వం ఆలోచన చేయడం రైతాంగాన్ని మోసం చేయడమే అవుతుందని తక్షణమే మార్గదర్శకాలను సవరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. జూలూరుపాడులో సనపా రోశయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రుణమాఫీకి తెల్ల రేషన్ కార్డు, కేంద్ర కిషన్ సమ్మాన్ యోజన నిబంధనలు పరిగణలోకి తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ముందు వరంగల్ డిక్లరేషన్ పేరుతో రాష్ట్రంలో ప్రతీ రైతుకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఇప్పుడు 2018 డిసెంబర్ 12కు ముందు రుణం తీసుకున్న రైతులకు, రీషెడ్యూల్ చేసిన రుణాలను మాఫీ చేయమని అనడం దారుణమన్నారు. కవులు, రైతులకు రుణమాఫీ చేయమనడం, 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు మంజూరు చేయని ప్రభుత్వాలు ఇవ్వాళ్ల రుణమాఫీకి అదే కార్డును తప్పనిసరిగా చేయడం ఘోరమైన విషయమన్నారు. తక్షనమే రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో బ్యాంకుల్లో రుణం తీసుకున్న ప్రతీ రైతుకు రేషన్ కార్డులు పరిగణలోకి తీసుకోకుండా వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, యల్లంకి మధు, తాతా నరసింహారావు, పొన్నకంటి వెంకటేశ్వర్లు, పత్తిపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ కలయిక...

### - పాతికేళ్ల తర్వాత గురువులకు పాదపూజ- చిన్ననాటి స్నేహితులతో సందడి

*లక్ష్మీదేవిపల్లి, జూలై 16 - ప్రభాతవార్త:*



పట్టణంలోని శ్రీరామచంద్ర బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థినులు పాతికేళ్ల తర్వాత కొత్తగూడెంలో కలుసుకున్నారు. 1997-98లో పదవ తరగతి చదువుకున్న స్నేహితులంతా ఒక చోటకు చేరుకున్నారు. కొత్తగూడెంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అప్పుడు పదవ తరగతి చదివిన 50 మంది విద్యార్థినులు, నాడు వారికి విద్యా బుద్దులు నేర్పి పాఠాలు చెప్పిన గురువులకు పాద పూజ చేసి వారిని గౌరవించుకున్నారు. పదేళ్ల క్రితం వారు స్కూల్‌లో చేసిన అల్లరిని, మధునానుభూతులను ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి పాఠశాలలో పాఠాలు చెప్పిన గురువులు భారతమాత, మాణిక్యంబా, వసంతమణి, విజయకుమారి, శైలజ మేడంలకు పాదపూజ చేసి ఘనంగా సన్మానించారు. స్కూల్‌లో అటెండర్‌గా నాడు సేవలు చేసిన అనసూర్యను సత్కరించారు. నాటి గురువులు తమ చేత విద్యావంతులైన నాటి విద్యార్థులు ఇప్పుడు దేశం నలుమూలల లాయర్లుగా, లెక్చరర్లుగా, బ్యాంకు అధికారులుగా, వివిధ హోదాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం వారికి నిజంగా ఆనందం కలిగిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యారిథ్రనులు కల్యాణి, సుధా, తేజావతి పాల్గొన్నారు.

## బేషరతుగా రైతుల రుణాన్ని మాఫీ చేయాలి



*కొత్తగూడెం టౌన్, జూలై 16 - ప్రభాతవార్త:*

రైతులు తీసుకున్న రుణాలపై ఎలాంటి పరిమితులు విధించకుండా పూర్తి స్థాయిలో ఒకే దఫా రుణాలు మాఫీ చేయాలని, రైతు భరోసా అర్హత పరిమితిని 15 ఎకరాలకు పెంచాలని ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక శేషగిరిభవన్‌లో జరిగిన జిల్లా కార్యవర్గ తొలి సమావేశంలో మాట్లాడారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని అన్నారు. రేషన్ కార్డు నిబంధను తొలగించి ప్రతీ ఒక్కరికీ రుణమాఫీ చేయాలని కోరారు. కౌలు రైతులకు సరైన గుర్తింపు లేకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని, వీరిని గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, కౌలు రైతులకు కూడా రైతుబంధు అమలు చేయాలని కోరారు. పంట రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సలిగంటి శ్రీనివాస్, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, పూర్ణచందర్‌రావు, కుమారి హన్మంతరావు, తాళ్లూరి పాపారావులు పాల్గొన్నారు.

## మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎంపీ సీటు ఇవ్వకపోవడం వల్లనే ఎక్కువ స్థానాలు గెలవలేదు

*కొత్తగూడెం టౌన్, జూలై 16 - ప్రభాతవార్త:*



మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎంపీ సీటు ఇవ్వకపోవడం వల్లనే ఎక్కువ ఎంపీ సీట్లు గెలవకపోవడానికి కారణమని మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో విలేఖరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పెద్ద కులం దాదాపు 80 లక్షలు అయిన మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వకపోవడం వల్లనే 17 ఎంపీ సీట్లకు 8 ఎంపీ సీట్లు మాత్రమే పరిమితం అయిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చి రేవంత్‌రెడ్డిని సీఎంని చేస్తే అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 17 ఎంపీ సీట్లకు ఒక్క ఎంపీ సీటు ఇవ్వకుండా మాదిగలకు మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం



*కొత్తగూడెం, జూలై 16 - ప్రభాతవార్త:*

లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ అన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 యాక్టు పీసీ అండ్ పీఎన్‌డీటీ సంబంధించి అడ్వైజరీ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్‌లో కమిటీ వారు కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకొచ్చారు. ఎవరైనా ఈ యాక్టును అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విధంగా సరైన కారణం లేకుండా అబార్షన్ నిర్వహిస్తే వారిపై కూడా చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు చైతన్య, అనూష, అడ్వకేట్ పార్వతి, డాక్టర్ కోరా శ్రీ యాదవ్, ఎండీ అజ్గర్ హుస్సేన్, మొహిద్దీన్‌లు పాల్గొన్నారు.

## భారీ చెట్ల కొమ్మలను తొలగించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 16 :*

మణుగూరు మండల కేంద్రంలోని సమితి సింగారం-పీవీ కాలనీ ప్రధాన రహదారి వెంట ఉన్న భారీ చెట్ల కొమ్మలు విరిగి పడిపోయి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వాటిని తక్షణమే తొలగించాలని కోరుతూ

## సర్పాలు జీవవైవిధ్యంలో ఒక భాగమే...

### - వరల్డ్ స్నేక్స్‌డేలో అవగాహన కల్పించిన జిమ్ సంతోష్





*కొత్తగూడెం అర్బన్, జూలై 16 - ప్రభాతవార్త:*

సర్పాలు జీవవైవిధ్యంలో ఒక భాగమే అని, వాటిని చంపకుండా బతకనివ్వాలని ప్రాణధార స్నేక్ రెస్క్యూ కో ఆర్డినేటర్ జిమ్ సంతోష్ అన్నారు. వరల్డ్ స్నేక్స్ డే సందర్భంగా కొత్తగూడెం, పాల్వంచలోని పార్కులు, క్రీడా మైదానాలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాములు పరానయవరణం అవగాహన సదస్సులో ఆయన పాల్గొని వాకర్లకు, విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. పాములను వాటిపై అవగాహన కల్పించి వాటి గురించి వివరించారు. ఇవి రైతు నేస్తాలని, వాటి ఆవాసాల పట్ల దృష్టి సారించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే చాలా మంచిదని, పాములు రకాలుగా వాటిపైన అపోహలు గురించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. పాము కాటు లక్షణాలు, కరిచినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన పనులు, చేయకూడని పనులు గురించి వివరించారు. ప్రిన్సిపాల్ అనురాధ, కొత్తగూడెం రాజీవ్‌పార్కు, ప్రగతిమైదాన్‌లోని వాకర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ



*లక్ష్మీదేవిపల్లి, జూలై 16 - ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌ను కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సందర్శించారు. ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించడంతో పాటు కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదదపూర్వకంగా వ్యవహరించాలని వారికి గౌరవం ఇవ్వాలని పోలీసులకు సూచించారు.

## నకిలీ విలేకరులపై కేసు నమోదు

*కొత్తగూడెం క్రైం, జూలై 16 - ప్రభాతవార్త:*

తాము విలేకరులమని, మీ నాన్నకు అక్రమ సంబంధం ఉందని వార్త రాస్తామని బెదిరించిన ముగ్గురు వ్యక్తులపై మంగళవారం కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.. కొత్తగూడెం పట్టణం సన్యాసి బస్తీకి చెందిన దాసరి కార్తీక్ తల్లి పూర్ణ చనిపోవడంతో ఆ కార్యంలో ఉన్నప్పుడు ఇంటికి వచ్చి తాము విలేకరులమని రమేష్, గణేష్, కృష్ణమూర్తిలు వచ్చారు. మా అన్న శ్రీనివాస్ మాట్లాడమని పంపించారు. తాము మీ నాన్నకు అక్రమ సంబంధం ఉందని, మీ తల్లి గురించి కూడా రాయకుండా ఉండాలంటే మేము చెప్పినట్లు వినాలని డబ్బు ఇవ్వాలని బెదిరించారు. మీ పరువు పోతుందని బెదిరించారని వారితో ఫోన్‌లో మాట్లాడించినట్లు ముగ్గురు విలేకరులమని చెప్పి మా దగ్గరకు వచ్చి రమేష్, గణేష్, కృష్ణమూర్తిలు బెదిరించారని పేర్కొంటూ దాసరి కార్తీక్ ఫిర్యాదు చేసినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేరస్తున్నట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు తహ సీల్దార్ వి. రాఘవరెడ్డికి వినతి పత్రం అందజేశారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## రాష్ట్ర సచివాలయం సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై16 - ప్రభాతవార్త:*

రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కీలక సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ పాల్గొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ధరణి, ప్రజాపాలన, విద్య, మహిళా శక్తి, డ్రగ్స్ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ, తదితర 9అంశాలపై జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నట్లు కలెక్టరేట్ ఓ ప్రకటనలో తెలిపింది.

## చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించండి





*కొత్తగూడెం టౌన్, జూలై 16 - ప్రభాతవార్త:*

మూడేళ్లు నిండిన చిన్నారులను తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. రామవరం 6వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ మాట - అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రారంభించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో మొక్కలు నాటారు. పిల్లలకు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రీ స్కూల్‌లో మంచి విద్యాబోధనతో పాటు పౌష్టికాహారం కూడా అందించడం జరుగుతుందని అన్నారు. పూర్వ పాఠశాల విద్యా కార్యక్రమాల్లో భాగంగా రూపొందించిన పాఠ్య ప్రనాళిక అంశాలు, బోధనాంశాలు, పిల్లలకు మంచి అలవాట్లు జ్ఞానంతో కూడిన విద్యాబోధన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రాధిక, నాగమణి, హెల్పర్లు సరిత, నిర్మల, సుజాత, ఆర్పీ సుజాత పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత భవిష్యత్తు





*కొత్తగూడెం టౌన్, జూలై 16 - ప్రభాతవార్త:*

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, పిల్లల తల్లిదండ్రులతో తమ పిల్లలను బడిబాట పట్టించాలని 30వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల సమైక్య అన్నారు. బడిబట కార్యక్రమంలో భాగంగా మంగళవారం 30వ వార్డు పరిధిలోని మధురబసేత్తులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు వార్డులో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సీత, నేరెళ్ల శ్రీనివాస్, మిర్యాల సుధాకర్, సుధారాణి, పూలమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో 'చెత్త'పై దృష్టిసారించండి

## -అభివృద్ధి అంటూ ప్రచారాలే తప్ప అమలుశూన్యం- బిజెపి మధిర సెగ్మెంట్ కన్వీనర్ ఏలూరి

*మధిర,జూలై16(ప్రభాతవార్త)*



గతంలో చెత్తమున్సిపాలిటీగా అధికారులు ప్రజాప్రతినిధులతో అగౌరవాన్ని పొందినా నేటికీ ఆపేరును మార్చుకునేదిశగా చర్యలు చేపట్టకపోవడం పాలకవర్గం,అధికారుల తీరుకు నిదర్శనమని బిజెపి మధిరసెగ్మెంట్ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం మధిర మున్సిపాలిటీలో నెలకొన్న పారిశుద్ధ్య నిర్వహణలోపం, అస్థవ్యస్తంగా మారిన అంతర్గతరహదారులు, డ్రైనేజీకాలువలపై పార్టీశ్రేణులతో కలిసి మున్సిపాలిటీ ఎదుట ధర్నాచేసి, మేనేజర్ రవీంద్రకుమార్‌కు వినతిపత్రాన్ని అందచేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ పరిస్థితి పేరుగొప్ప ఊరుదిబ్బగా మారిందన్నారు. గతపాలకుల హాయాంలో రూ.30కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, గుడ్‌మార్నింగ్‌మధిర తదితర పేర్లతో ప్రచారార్భాటాలు చేసి కాలయాపన చేసారన్నారు. గడిచిన రెండునెలలుగా పట్టణపరిధిలో పారిశుద్ధ్యంపై దృష్టిసారించిన దాఖలాలులేవని, దీని వలన డ్రైనేజీ కాలువల్లో పూడికలు పేరుకపోయిందన్నారు. ప్రస్తుత వర్షాకాల వాతావరణ పరిస్థితుల్లో అస్థవ్యస్తంగా మారిన పారిశుద్ధ్యంతో దోమలుపెరిగి ప్రజలు అనారోగ్యాలకు గ ు ర వ ు త ు న్నా ర న్నా ర ు . త క్ష ణ వే ం పాలకవర్గం,అధికారులు స్పందించి ప్రత్యేకడ్రైవ్ నిర్వహించాలని డిమాండ్‌చేసారు. లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, మర్శకట్ల స్వర్ణాకర్, మండల,పట్టణ అధ్యక్షులు పాపట్లరమేష్,గుండా చంద్రశేఖర్‌రెడ్డి, డివిఎన్ సోమేశ్వరరావు, కుక్కలరాము, దోర్నాలరవీందర్,కత్తిరవి, మాధవసాయిలతో పాటు పలువురు ఉన్నారు.

## ఆదాయపన్ను ఎగవేతదారులపై చర్యలు
## ఆదాయపన్ను అధికారి ఉమామహేశ్వర్



*ఖమ్మం, జులై 16, ప్రభాతవార్త:*

ఆదాయపన్ను ఎగవేతదారులపై చర్యలుంటాయని ఖమ్మం ఆదాయపన్ను అధికారి ఉమామహేశ్వర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిడివోలకు ఆదాయపన్ను రిటర్న్లు దాఖలుపై ఆదాయపన్ను అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయపుపన్ను అధికారి మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆదాయపన్ను ముఖ్య ఆదాయ వనరులని, ఆదాయపన్ను క్రింద వసూలయ్యే ప్రతి పైసా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కొరకు ఖర్చవుతుందన్నారు. త్రైమాసిక టిడిఎస్ దాఖలు తప్పనిసరి అని ఆయన అన్నారు. వేతన ఆదాయం కొరకు ఫారం 24క్యూ, వేతనేతర ఆదాయం కొరకు ఫారం 26క్యూలో టిడిఎస్‌లు సమర్పించాలన్నారు. డిడివోలు క్రిడెన్షియల్‌ను రహస్యంగా ఉంచాలని, ఎవ్వరికి షేర్ చేయవద్దని ఆయన తెలిపారు. బోగస్ పత్రాలతో ఆదాయపన్ను ఎగవేతదారులపై ప్రాసిక్యూషన్‌తో పాటు ఫెనాల్టీ అధిక మొత్తంలో ఉంటుందని కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఆదాయపు పన్ను రిటర్న్లు ఫారం 16ను జూన్ 15లోగా అందజేయలన్నారు. ఈ కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డిడివోలకు ఆదాయపుపన్నుకు సంబంధించి రిటర్న్లు, త్రైమాసిక, వార్షిక రిటర్న్లు ఎప్పుడు సమర్పించాలి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదాయపు పన్ను, అధికారి చైతన్య వివిధ శాఖల డిడివోలు పాల్గొన్నారు.

## అమ్మ మాట..

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 16 :*



మణుగూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు-1, 4 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మ మాట అంగన్‌వాడీ బాట అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిదండ్రులు మూడు సంవత్సరాలు నిండిన పిల్లల పేర్లను అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుజాత, మల్లేశ్వరీ, సావిత్రి, రమాదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట - అంగన్వాడీ బాట





*ఎర్రుపాలెం, జూలై 16, ప్రభాతవార్త :*

పెగళ్ళపాడు గ్రామంలో అంగన్వాడీ సెంటర్ వన్ టూ పాఠశాల చిన్నారులతో కలిసి అమ్మ బాట - అంగన్వాడీ బాట కాన్యక్రమాన్ని స్దానిక ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్‌బాబు ర్యాలీని ప్రారంభించారు. అంగన్వాడీ సెంటర్‌లో బాల బాలికలకు కావాల్సిన ఫౌష్టికరమైన ఆహారం మొదటి దశలో వారికి కావాల్సిన అక్షర జ్ఞానాన్ని అంగన్వాడీ సెంటర్ల ద్వారా పిల్లల పొందుతారని, గ్రామంలోని చిన్నపిల్ల తల్లిదండ్రులకు అంగన్వాడీల ద్వారా పొందుతున్న సౌకర్యాలను గమనించి మీ పిల్లలను అంగన్వాడీ సెంటర్‌లో చేర్పించాలని ర్యాలీ తీసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

తల్లి బిడ్డ సంక్షేమం... అంగన్వాడీ ఆశయం

అనే నినాదాలు చేసుకుంటూ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గరికపాటి నాగరత్నమ్మ, మోదుగుల వీరమ్మలు స్దానిక పంచాయితీ సెక్రటరీ వెంకటరమణ, గ్రామ పెద్దలు సుగ్గుర్తి వెంకట్ నారాయణ, వెలుగు గ్రామ సమైఖ్య మహిళ సభ్యురాలు మట్టగుంజ అలేఖ్య, బాజినేని వెంకటేశ్వర్లు, షేక్ ఫకీర్ సాహెబ్, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు ర్యాలీలో పాల్గొని అంగన్వాడీ సెంటర్ల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు కూడా మీ చిన్న పిల్లలను అంగన్వాడీ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యా బోధన



*కామేపల్లి, జూలై 16, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం ముచ్చర్ల రైతు వేధికలో పూర్వ ప్రాథమిక విద్యా బోధనపై 3రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం మంగళవారం సాయంత్రం ముగిసాయి. మండలంలోని అంగన్వాడీ టీచర్లు శిక్షణను పొందారు. ముగింపు కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ నారపరాజు దయామణి పాల్గొని అంగన్వాడీ టీచర్లను ఉద్దేశించి ప్రసంగించారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ఆంగ్ల విద్యతో కూడినటువంటి పూర్వ ప్రాథమిక విద్యా తరగతులను చిన్నారులకు బోధించాలని సూచించారు. అనంతరం అమ్మ మాట - అంగన్వాడీ బాట పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశిష్టత, ప్రయోజనాలను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు బి వెంకటమ్మ, రమాదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఘనంగా శీతల భవాని పండుగ



*మధిరరూరల్, జూలై 16, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో మంగళవారం గిరిజనులు శీతల భవాని పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ప్రతి ఇంటి నుంచి బోనాలతో గ్రామ పొలిమేరలో



ప్రతిష్టించిన అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం డప్పువాయిద్యాలు, నృత్యాలు చేస్తూ గిరిజనులు మేకలు, కోళ్లను కోసి వాటిపైనుంచి పశువులను దాటించారు. ఇలా చేయటం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, పాడిపంటలు బాగా పండుతాయని గిరిజనులు తెలిపారు. దేవతను పూజించే క్రమంలో పెద్దమనిషిని పూజారిగా ఉంచి అతని చేతులమీదుగా కార్యక్రమాన్ని నిర్వహించటం బంజారాల ఆచారం. ఎక్కువ పశుసంపద వృద్ధిచెందాలని, ప్రజలందరిని దేవతగా చల్లగా ఉండేలా దీవించాలని, పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు తండానాయక్, భూక్యా హచ్యనాయక్, వస్త్రాయ్‌నాయక్, జంబునాయక్, గోరియానాయక్, సక్రునాయక్, పకీరనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లూరులో ఉచిత వైద్యశిబిరం

*మధిరరూరల్, జూలై 16, ప్రభాతవార్త:*




దెందుకూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్, రైట్ పాత్ హ్యుమానిటీ సెంటర్ ట్రస్ట్ సంయుక్తంగా మంగళవారం ఇల్లూరు గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బాధ్యులు షేక్.మహబూబ్, సిరాజ్జుద్దిన్, జిలానీ, షేక్.గౌస్, మొహిద్దీన్, కరీముల్లా, వైద్యసిబ్బంది లంకా కొండయ్య, సుబ్బలక్ష్మీ, ఐశ్వర్య, విజయకుమారి, మాజీ ప్రజాప్రతినిధులు ఎన్నారై సైదులు, ఖాసీంబీ, అంగన్‌వాడీ టీచర్ నాగమణి, ఆశకార్యకర్తలు రాహేలు, చంద్రకళ పాల్గొన్నారు.

## నిరుపేదకు నిత్యవసరాలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 16 :*



మణుగూరు లోని అశోక్‌నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి మంగళవారం వాసవీ క్లబ్, వాసవీ వనిత వైభవ్ ఆధ్వర్యంలో దోసపాటి లక్ష్మీ జన్మదినం సందర్భంగా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బి.అంజలి, దోసపాటి నాగేశ్వరరావు, బండారు నర్సింహారావు, శ్యాం, చిత్తలూరి రమేష్, వడియాల ప్రభాకర్, బి.మురారీ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితే పదవులు వాటంతతట అవే వస్తాయి

**జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు**

**పువ్వాళ్ల దుర్గా ప్రసాద్**




**కార్పొరేషన్, జులై 16, ప్రభాతవార్త:** కష్టపడితే పదవులు వాటంతట అవే వస్తాయని జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పదవీ బాధ్యతలు స్వీకరించి తొలిసారి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో డిసిసి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే వారిని అధిష్టానం ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో రాయల నాగేశ్వరరావు పార్టీని చెక్కు చెదరకుండా కాపాడుకుంటూ వచ్చారని, కార్యకర్తలకు అండగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలపై తనదైన రీతిలో అప్పటి పాలకపక్షంపై పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ పార్టీ కట్టుబాటులను గౌరవిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలియజేశారు. రాయల భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కష్టపడే మనస్తత్వం ఉన్న వ్యక్తి రాయల నాగేశ్వరరావు అని అలాంటి వ్యక్తిని గుర్తించి కాంగ్రెస్ అదిష్టానం ప్రభుత్వంలో పదవి ఇవ్వడం శుభపరిణామం అని అన్నారు. ముున్ముందు మరెన్నో పదవులు అలంకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆల్ఇండియా కాంగ్రెస్ కమిటికి కృతజ్ఞతలు తెలియజేశారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలను ఏకీభవిస్తూ, తనకు అప్పగించిన పదవిలో నిబద్ధతతో నడుచుకుంటూ అందరి మన్నలను పొందుతానని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఎంఎల్‌సోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.జావెద్, నాగండ్ల దీపక్ చౌదరి, పిసిసి సభ్యులు వడ్డె నారాయణ, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా ఐఎన్‌టియుసి కిసాన్ సేవాదళ్, ఎస్సీ మైనారిటీ సెల్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కొత్త సీతారాములు, మొక్కా శేఖర్‌గౌడ్, ఎస్‌డి గౌస్, బొద్దు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సెన్, రాష్ట్ర కిసాన్ ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, వడ్డెబోయిన నరసింహారావు, కార్పొరేటర్ లకావత్ సైదులునాయక్, నగర ఓబిసి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, మందవల్లి నాగమణి, ఉన్నం రాజశేఖర్, వివిధ మండలాల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : మేయర్



**కార్పొరేషన్, జులై 16, ప్రభాతవార్త:** వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ మంగళవారం అన్నారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డెంగ్యూ, జ్వరాలకు కారణమయ్యే దోమల నివారణకు ఖాళీ డబ్బాలు, టైర్లు, కొబ్బరి బొండాలు,ఇళ్లలోని గాబులు, వాడని కూలర్లు, పూల కుండీలు, బకెట్లలో నీరు నిల్వ చేయకుండా చూసుకోవాలని, మన ఇంటి పరిసరరాలను మనమే శుభ్రపర్చుకొని వ్యాదులు బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలకు నగర ప్రజలు సహకరించాలని కోరారు.

# జిల్లా పాఠశాల క్రీడలకు నూతన కార్యాలయం ప్రారంభం

**ఖమ్మం కల్చరల్, జులై 16, ప్రభాతవార్త:** నగరంలో నిజాంపేట్ పాఠశాల నందు జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో నూతన పాఠశాల క్రీడా కార్యాలయం ఏర్పాటు చేసుకున్నట్లు జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి కె.నర్సింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పాఠశాల క్రీడలకు గత కొన్ని సంవత్సరములుగా కార్యాలయం లేక జిల్లాలోని క్రీడాకారులు, వ్యాయమ విద్య, ఉపాధ్యాయులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నటువంటి విషయము జిల్లాలోని క్రీడాకారులకు, వ్యాయమ ఉపాధ్యాయులకు తెలిసిందే. అందులో భాగంగా జిల్లా వ్యాయమ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిని సంప్రదించగా ఎక్కడైనా మీకు వసతి సౌకర్యం ఉన్నట్లయితే మా దృష్టికి తెచ్చినట్లయితే మేము వెంటనే పాఠశాల క్రీడలకు భవనం ఏర్పాటు చేయుటకు ఉత్తర్వులు ఇస్తానని తెలియజేశారు. అందులో భాగంగా స్థానిక జమ్మిబండలో ఉన్నటువంటి నిజాంపేట ప్రైమరీ స్కూల్ నందు నూతన కార్యలయం ఏర్పాట్ల కొరకు జిల్లా విద్యాశాఖ అధికారి సంప్రదించగా వారు వెంటనే ఆమోదం తెలిపారు. ఈ నూతన కార్యాలయానికి అయ్యేటువంటి ఖర్చు ఏదైతే ఉంటుందో అది జిల్లాలోని వ్యాయమ ఉపాధ్యాయులందరి సహాయ సహకారాలతో ఎవరికి తోచిన వారు సహాయ సహకారాలు అందిస్తూ పాఠశాల క్రీడల కార్యాలయానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని త్వరలోనే ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తుందని జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి కె.నరసింహమూర్తి తెలిపారు.

# పారదర్శకంగా బదిలీలు

**-డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ**



**భద్రాచలం, ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ హైద్రాబాద్ వారి జీవో నెంబర్ 80 ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, డ్రైవర్లు, రికార్డు అసిస్టెంట్లు, నాలుగవ తరగతి ఉద్యోగులు, కుక్, కామాటి, వాచ్‌మెన్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీలు చేయడం జరిగిందని డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ అన్నారు. మంగళవారం పీఎంఆర్సీ భవనంలో సమావేశ మందిరంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశాల మేరకు అదికారుల కమిటీ, నాలుగవ తరగతి ఉద్యోగుల కమిటీ సభ్యుల సమక్షంలో గిరిజన సంక్షేమఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, డ్రైవర్లు, రికార్డు అసిస్టెంట్లు, నాలుగవ తరగతి ఉద్యోగులు ఉద్యోగులను కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 శాతం సిబ్బందికి బదిలీలు చేయాల్సి ఉండగా 81 మందిని బదిలీ చేశామని, ఈ బదిలీ ప్రక్రియలో భార్యాభర్తలు, దివ్యాంగులు, మెడికల్ పరంగా, వితంతు మహిళలకు ముందుగా ప్రాధాన్యాత ఇచ్చి కౌన్సిలింగ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ బదిలీలలో జూనియర్ అసిస్టెంట్లు 15 మందికి గాను 9 మందిని, రికార్డు అసిస్టెంట్లు 14 మందికి గాను 9 మందిని, ఆఫీస్ సబార్డినేట్లు 24 మందికి గాను 15 మందిని, కుక్, కామాటిలు 34 మందికి గాను 19 మందిని, వాచ్మెన్లు 16 మంఇకి గాను 12 మందిని, డ్రైవర్లు 2 ఇద్దరికి కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేశామన్నారు. ఈ బదిలీల ప్రక్రియ ఎటువంటి పొరపాట్లుకు తావు లేకుండా పారదర్శకంగా, సిబ్బంది అందరూ సంతృప్తి చెందేలా బదిలీలు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీవో నరసింహారావు, చంద్రమోహన్, రాధమ్మ, పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది రమణమూర్తి, నారాయణ, రంగయ్య, అశోక్, సురేష్, శ్రీదర్, శేఖర్, రమణ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు నిల్ - సమస్యలు ఫుల్




**సమస్యలకు నిలయంగా గ్రామాలు**

**బోనకల్, ప్రభాతవార్త** మండలంలో ఉన్న గ్రామ పంచాయతీలకు నిధుల కొరత వేధిస్తోంది. కొన్ని నెలల కాలంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన గ్రాంట్లు గ్రామ పంచాయతీలకు చేరకపోవడంతో నేడు పంచాయతీలకు సమస్యల వలయంగా మారాయి. గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో సర్పంచులను ఒత్తిడిలకు గురి చేసి పూర్తి చేసిన పనులకు రూ.లక్షల బిల్లులు చెల్లించకపోవడంతో తాజా మాజీ సర్పంచుల పరిస్థితి దుర్భరంగా మారింది. ప్రభుత్వం నుంచి రావలిసిన బిల్లులు రాకపోవడంతో పారిశుధ్య పనులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని నెలలుగా పంచాయతీలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామాల్లో రోజువారి పనులు చేయాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మంజూరైనా అరకొర నిధులు రాక సిబ్బందికి జీతాలు ఇవ్వక వారికి పూట గడవని పరిస్థితి కూడా ఉంది. లక్షలు ఖర్చు చేసి ఎన్నికైన తాజా మాజీ సర్పంచులు, పంచాయతీల్లో లక్షల రూపాయల పెండింగ్ బిల్లుల మంజూరు కాక తీవ్ర నిరాశగా ఉన్నారు. ఈ పరిస్థితి గ్రామాల అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పంచాయతీల్లో పనులు చేయకపోతే గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శులను నిలదీస్తుంటే ఏమి సమాధానం చెప్పాలో అర్థం కా కార్యకర్తల పరిస్థితి అయోమయంగా మారింది. దీంతో కార్యదర్శులు అనేక తంటాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీలకు ట్రాక్టర్ ఉన్నా డీజిల్ పోయడానికి డబ్బులు లేక కార్యదర్శులు సొంతంగా డబ్బులు పెట్టి పోయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని నెలల నుంచి పంచాయతీలకు ఇబ్బందులు తప్పడం లేదు.

**పంచాయతీ సిబ్బంది జీతాలకు ఇబ్బందులు...**

మండలంలో ప్రతి గ్రామ పంచాయతీలో నిధుల కొరత ఏర్పడడంతో సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. పంచాయతీ పరిధిలో పన్నులు వసూలు కాక పంచాయతీకి చెందిన ప్రత్యేక నిధులు లేక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. పంచాయతీల్లో వందశాతం బిల్లులు వసూలు చేసినా కూడా ఆ డబ్బులు కేవలం రెండు లేదా మూడు నెలల మాత్రమే సిబ్బంది జీతాలకు సరిపోతుంది. అక్కడక్కడ పంచాయతీలో సిబ్బందికి జీతాలు సమయానికి అందక విధుల నుంచి తప్పుకుంటున్నారు.

పంచాయతీల్లో ఆదాయం తక్కువ ఉండడంతో సిబ్బంది జీతాలు చెల్లింపు కూడా కష్టమవుతోంది. ఆరు నెలల నుంచి పంచాయతీలకు నిధులు రాక సిబ్బందికి జీతాలు ఇవ్వక పంచాయతీల పరిస్థితి దారుణంగా ఉంది.

# ఏరియా ఆసుపత్రిలోని సిబ్బంది బదిలీలను నిలుపుదల చేయాలి

**-ఐటిడిఏ పీవోకు సీపీయం వినతి**



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిని బదిలీ చేయడం సరికాదని తక్షణమే నిలుపు దల చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సీపీయం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఐటిడిఏ పీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. భద్రాచలం ఏరియా ఆసుపత్రికు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్ వంటి నాలుగు రాష్ట్రాల ఏజెన్సీ ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని, ఆనాటి సీపీయం ఎమ్మెల్యేలు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల కృషితో 200ల పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందాదని గుర్తు చేశారు. అటువంటి 200ల పడకల ఆసుపత్రిలో వైద్యులు నర్సింగ్, పారామెడికల్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో మొత్తం 207 పోస్టులు ఉండగా అందులో రెగ్యులర్, కాంట్రాక్టర్ ప్రాతిపదికన 117 మంది మాత్రమే పనిచేస్తున్నారని, ఇంకా 90 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. వైద్యులు పోస్టులు కూడా ఇంకా 29 మంది ఖాళీగా ఉన్నాయని, నర్సింగ్ పోస్టులు 53 మందికి 23 మంది మాత్రమే పనిచేస్తున్నారని, మిగతా 39 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితిల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిని బదిలీ చేయడంసరికాదని అన్నారు. తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తన్న వైద్యుల బదిలీలు నిలుపుదల చేసి ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేయాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సా రెడ్డి, బండారు శరత్‌బాబులు ఉన్నారు.

# రైతులకు అండగా ఉంటా



**కాంగ్రెస్‌ది రైతాంగ ప్రభుత్వం**

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**రాయల నాగేశ్వరరావును ఘనంగా సన్మానించిన శ్రీమంత రాక్స్ బంధుమిత్రులు**

**ఖమ్మం, జులై 16, ప్రభాతవార్త:**

రైతులకు వెన్నుదన్నుగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించేది కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటేనని, అటువంటి రైతాంగానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని వివిసి ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ గౌరవ అధ్యక్షులు పుసులూరి నరేంద్రజావేద్ అధ్యక్షతన రాయల నాగేశ్వరరావుకు శ్రీమంత రాక్స్ బంధు మిత్రుల ఆధ్వర్యంలో అభినందన ఆత్మీయ సన్మాన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతాంగ సమస్యలను ఏవిధంగా పరిష్కరించాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బాగా తెలుసని వారి కష్ట సుఖాల్లో తమ ప్రభుత్వం పాలు పంచుకుంటుందని రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఆగస్టు 15లోగా జరగబోతుందని అన్నారు. ఈ నెల 18 సాయంత్రంలోగా లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృతనిశ్చయంతో అడుగులు వేస్తుందని రాష్ట్రంలోని రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటను గిడ్డంగులలో దాచుకునేందుకు వసూలుబాట ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయనటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తమ ప్రభుత్వంలో జరగబోతున్నాయని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీమంతరాక్స్ బంధు మిత్రులు నాపై ఉన్న అభిమానంతో ఇంతటి ఘన సన్మానం చేయటం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి.దుర్గాప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జావెద్, మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, శ్రీమంత రాక్స్ పార్ట్నర్ సుడిగాలి కిషన్‌రావు, తుళ్లూరి వెంకటేశ్వరరావు, నెల్లూరు వెంకటేశ్వరరావు, శీలారెడ్డి, ప్రముఖ న్యాయవాది వడ్డెల్లి కృష్ణమూర్తి, టిడిపి నేత రామనాథం, సిపిఎం నేత ఎర్ర శ్రీకాంత్, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర అధ్యక్షులు రంగారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కార్యాలయ ఇంచార్జ్ దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణ భగవానుడే

**కార్పొరేషన్,జులై 16, ప్రభాతవార్త:**

ఈనెల21న ఆషాడమాసంలో వచ్చే గురుపౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రం ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర విడివోస్‌కాలనీలో త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటి సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. గురువు గుణాతీతుడు అలాగే రూప వర్జితుడు, గుణముల మలినం లేదు అలాగే రూపం లేదు కాబట్టి గురు అన్నారు. ఇంకా గుంద్రము అను పదము నుండి పుట్టిన పదమే గురువు అని చెప్పవచ్చు. అది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమిపైభగవంతుడుగా జన్మిస్తే ఆయనను గురువు అని అంటాము. పూర్వము గుండ్రాయి లాంటి వాడు సామెతగా అనెడి వారు అది అంతము లేని గుండ్రాయి కూడా మొదలు చివరి అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారు. దేవుడే మనిషి జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలి. ఆషాడమాసంలో చంద్రుడు గుండ్రంగాపెద్దగా ఉండుట వలన గురు పౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీకృష్ణుడుని మాత్రమే జగద్గురువుగా భావించి గురు పూజ చేయాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక ఖమ్మంకమిటి అధ్యక్షుడు సభ్యులు నాగరాజు, సత్యం, సాంగ్యా, ఉమేష్, సంజయ్, విజయమ్మ, జయలక్ష్మి, సుజాత, మమత,అశ్విని, వినురాధ, దివ్య, భవాని, ఐశ్వర్య, అలేఖ్య తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక మొహరం

**ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**

**కార్పొరేషన్, జులై 16,ప్రభాతవార్త:**



త్యాగానికి ప్రతీక మొహర్రం అని మాజీ బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. మొహర్రం పండుగ త్యాగం స్ఫూర్తికి ప్రతీక అని విశ్వాసం నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానానికి మొహర్రం ప్రతీకగా నిలిచిదంటూ ఆయన పేర్కొన్నారు.మానవజాతిలో త్యాగం ఎంతో గొప్పదని, మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవడమే ఈ వేడుకకు నిజమైన అర్ధమని అన్నారు. త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికి స్ఫూర్తి నింపుతాయని నామ తెలిపారు.

**– ఏకాదశి శుభాకాంక్షలు –**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మాజీ ఎంపీ నామ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏడాది పొడవునా తెలంగాణ ప్రజల జీవితాల్లో ఆనందాలు నింపే పండుగలకు తొలి ఏకాదశి పండుగ అని నామ అన్నారు. జిల్లా ప్రజలకు శుభాలను, ఆయురోగ్యాలను అందించాలని నామ ప్రార్ధించారు. జిల్లా ప్రజలకు శుభాలను,ఆయురారోగ్యాలను అందించాలని నామ భగవంతుడిని ప్రార్ధిస్తున్నట్లు పేర్కొన్నారు.

# 15వ డివిజన్‌లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

**కార్పొరేషన్, జులై 16, ప్రభాతవార్త:**

శానిటేషన్ విజిట్‌లో భాగంగా మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య 15వ డివిజన్‌లో పర్యటించడం జరిగింది. అక్కడ ఓపెన్‌ప్లాట్స్ ఎక్కువగా ఉండటం వల్ల దోమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున వర్కర్స్‌తో అది అంత శుభ్రపర్చడం సాధ్యం కానందున జెసిపితో శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కమీషనర్‌ను ఆదేశించడం జరిగింది. అక్కడ జవాన్‌తో మాట్లాడుతూ ఇక్కడ రోడ్లు ఎంత పొడుగు ఉన్నాయి మీరు ఎలా ప్లాన్ చేసుకుంటున్నారు అనేది అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆటోలు ట్రాక్టర్లు సరిగా నడుస్తున్నాయా లేదా రోజుకి ఎన్ని ట్రిప్పులు వేస్తున్నారు మీరు డివిజన్ రోడ్డు వైస్ రోజువారి కలెక్షన్‌కి రూట్ మ్యాప్ ఎలా చేసుకున్నారనేది జవాన్‌ని ఎస్‌ఐని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆ డివిజన్ పెద్దగా ఉండటం వల్ల ట్రాక్టర్ రెండు ట్రిప్పులు వేసేలా ప్లాన్ చేసుకోవాలని సంబంధిత జవాన్ని ఆదేశించడం జరిగింది. డోర్‌టు డోర్ కలెక్షన్ ప్రతిరోజు జరగాలని అంతే ఫాగింగ్ కీమా పాస్ప్రే, ఫాగింగ్ రోజు జరిగేలా చర్యలు



తీసుకోవాలని నీళ్లపోకుండా ఆగి ఉన్న ప్రదేశాల్లో ఆయిల్‌బాల్స్ వేయాలని బావుల్లో నీరు ఎక్కువ రోజుల నుండి నిలువ ఉన్నచో అందులో బ్లిచింగ్ పిచికారి చేయాలని చెప్పడం జరిగింది. ఎక్కడైనా నీరు పోకుండా ఉన్నయెడల కచ్చా కాలువలు కొట్టి ఆ నీటిని డ్రైనేజిలోకి కలిసేలా చర్యలు చేపట్టాలని అసిస్టెంట్ కమీషనర్‌ను ఆదేశించడం జరిగింది. డివిజన్‌లోని వైకుంఠదేవాన్ని సందర్శించి అక్కడ మెయింటినెన్స్ బాగుంది నాటిన మొక్కలు బ్రతికేలా మంచి చర్యలు చేపట్టారని అక్కడ పనిచేసే వర్కర్‌ని ఇలానే మొక్కలు చనిపోకుండా చూడాలని చెప్పడం జరిగింది. అందులో గడ్డి ఉన్నందున ఆ గడ్డిని శుభ్రం చేయటానికి వర్కర్స్ అనిపెట్టి శుభ్రపర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.

## తమలపాకులతో సాయినాథునికి అభిషేకం



**ఖమ్మం కల్చరల్, జులై 16, ప్రభాతవార్త:**

గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా నగరంలోని గాంధీచౌక్ శ్రీవర ప్రధాత షిర్డీ సాయి మందిరంలో అల్లం రవికుమార్ బృందం వారిచే 41సార్లు హనుమాన్ చాలీసా పారాయణము, శ్రీసాయినాధునికి నాగవల్లీ దళములతో అర్చన,మన్యుపాశుపత సంక్షేప రామాయణ హోమం, శ్రీశైలం వాస్తవ్యులు శ్రీసాయిదాసుచే బా బా ప్రవచనములు, అనంతరం సాయిహారతలు, నీరాజన మంత్ర పుష్పము, చతుర్వేదస్వస్తి, పవళింపుసేవ చేశారు. ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్‌రావు, పొట్టి ప్రసాద్, కాకరపర్తి సూరి, భజన నాగేశ్వరరావు, భక్తులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వనమహోత్సవం

**కార్పొరేషన్, జులై 16, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ 24వ డివిజన్ శాంతి నగర్ ఏఎస్ఆర్ కళాశాల ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల కూచవల్లాల్ ప్రాంగణంలో ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఖమ్మంనగర మేయర్ పునకొల్లు నీరజ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను వాటి మనుగడకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఖాళీ స్థలాల్లో మొక్కను నాటాలని, కరెంటు తీగల కింద ఏపుగా పెరిగే మొక్కలు వేయద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు 24వ డివిజన్ కార్పొరేటర్



కమర్తపు మురళి, కార్పొరేటర్లు చామకూరి వెంకటనారాయణ, షౌకత్ అలీ, వడ్డెబోయిన నరసింహారావు, సహాయ కమీషనర్ సంపత్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారి, పాఠశాల హెచ్‌ఎం డాన్ బస్కో, కళాశాల పాఠశాల అధ్యాపకులు, విద్యార్ధులు అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా హిందూ వాహని సంఘటన్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా కళ్లెం విజయరెడ్డి

**ఖమ్మం కల్చరల్, జులై 16, ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా హిందూ వాహని సంఘటన్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా కళ్లెం విజయరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు హిందూ వాహని సంఘటన్ రాష్ట్ర అధ్యక్షురాలు మద్దూరు బార్గవరెడ్డి ఆమెకు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా కళ్లెం విజయరెడ్డి మాట్లాడుతూ తనపై పూర్తి నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# ఐటీఐలో రెండో విడత ప్రవేశాలకు గడువు పొడగింపు

**మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బడుగు ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :*

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో రెండో విడత ప్రవేశాల కొరకు దరఖాస్తుల గడువు పొడగించినట్లు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన మంగళవారం "ప్రభాతవార్త"తో మాట్లాడారు. ఈ నెల 4 నుంచి 15 వరకు దరఖాస్తులు ఇచ్చిన గడువును ఈ నెల 20 వరకు పొడగించడం జరిగిందన్నారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 20 తేదీ లోపు సమీపంలోని ప్రభుత్వ ఐటీఐలో దరఖాస్తులు ఆన్‌లైన్ చేసుకునేందుకు ప్రత్యేక సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ



అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఇటీవల పదోతరగతి సప్లమెంటరీ పాసైన విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలివిడత దరఖాస్తు చేసుకుని సీటు రానివారు ఆప్షన్ పెట్టుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం 9440206990 కు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన తెలిపారు.

## మున్సిపల్ కార్మికులకు ఏరియర్స్ చెల్లించాలి

**ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :*



మణుగూరు మున్సిపల్ కార్మికులకు ఏరియర్స్ చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదనరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వర్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఆర్సీ నివేదిక ప్రకారం అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.15,600, సెమి స్కిల్డ్ కార్మికులకు రూ.19,500, స్కిల్డ్ కార్మికులకు రూ.22,750 లు 2021 జూన్ నెల నుండి అమలు కావాల్సి ఉందన్నారు. 2023 మే నుండి మణుగూరు మున్సిపల్ కార్మికులకు అమలు చేయడం జరిగిందన్నారు. సుమారు రెండు సంవత్సరాల ఏరియర్స్ మున్సిపల్ కార్మికులకు రావాల్సి ఉందని, పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్ వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు మల్సూర్, రాజేందర్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, నర్సింహారావు, శ్రీమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :*



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మణుగూరు పీహెచ్‌సీ సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలంలోని రేగులగండి, మణుగూరు మున్సిపల్ పరిధిలోని విఠల్‌రావునగర్ గ్రామాల్లో హెల్త్ క్యాంపుల్లో పాల్గొని మాట్లాడారు. ఈ హెల్త్ క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, సత్తెమ్మ, రమాదేవి, వెంకటలక్ష్మీ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్య శిబిరం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :*

మణుగూరు మండలం కూనవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక ఎంపీటీసీ సభ్యులు గుడిపూడి కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపులో ఆయుర్వేద వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని, ఎంఎల్‌హెచ్‌పీ వెంకటలక్ష్మీ, ఏఎన్ఎం లక్ష్మీ, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



## 31 నెలల ఏరియర్స్ ఇవ్వాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :*



మణుగూరు మున్సిపాలిటీ కార్మికులకు 31 నెలల ఏరియర్స్ ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కార్మికులు మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాంబశివరావు, ఈశ్వర్‌రావు, నాగేశ్వరరావు, దుర్గారావు, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజు వసూళ్లు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :*



మణుగూరు మండల కేంద్రంలోని ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులు వసూళ్లు చేయడంతోపాటు యూనిఫామ్, స్టడీ మెటీరియల్ అమ్ముతున్నారని గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు సామాజిక కార్యకర్త కర్నే బాబురావు దరఖాస్తు చేసినట్లు మంగళవారం తెలిపారు. అదనపు కలెక్టర్ విద్యాచందన తగిన చర్యలు తీసుకోవాలని డీఈవోకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## సింగరేణి స్థానిక ఆదివాసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

*మణుగూరు ఆదివాసీ జేఏసీ నాయకులు*



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 : సింగరేణి సంస్థలో ఆదివాసీల రిజర్వేషన్లు అమలు చేయాలని సింగరేణి ఉద్యోగ, ఉపాధి కల్పనలో స్థానికులకు ప్రాధాన్యత కల్పించాలని మణుగూరు ఆదివాసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. సింగరేణి ఏజెన్సీలో ఒప్పందాల ప్రకారమే ఉద్యోగుల ఎంపిక నిర్వహించాలన్నారు. భూ ఒప్పందాల ప్రకారం వ్యవహరించకపోతే సింగరేణి సంస్థకు ఆదివాసీల భూములు ఇచ్చే పరిస్థితిలేదన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం అన్నింటా ఆదివాసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సింగరేణి హైస్కూల్‌లో తాత్కాలిక ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాల్లో ప్రతిభావంతులు, అర్హులైన ఆదివాసీ నిరుద్యోగులకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌కు కలిసిన దొబ్బల వెంకటప్పయ్య

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :*




రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావును మంగళవారం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొబ్బల వెంకటప్పయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాయల నాగేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకంక్షలు తెలిపారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

**ఏఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నరటి ప్రసాద్**

*కరకగూడెం, ప్రభాతవార్త, జూలై 16 :*




సెర్ప్‌లో పని చేస్తున్న గ్రామ సంఘం సహాయకుల(వీవోఏ)లకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారి సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నరటి ప్రసాద్ అన్నారు. ఆయన మంగళవారం వీవోఏల యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు మారిన వీవోఏల బతుకులు మారడం లేదన్నారు. కనీస వేతన చట్టం అమలు చేయాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో వేల్పుల మల్లిఖార్జున్, లక్ష్మీకుమారి, వెంకటేశ్వర్లు, బిక్షం, సతీష్, రమాదేవి, సాంబమూర్తి, వెంకన్న, సురేష్, పాపారావు, సామ్రాజ్యం, సునిత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ప్రజావేదిక తనిఖీ

*కరకగూడెం, ప్రభాతవార్త, జూలై 16 :*

మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో మంగళవారం జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక ప్రజా వేదిక తనిఖీ నిర్వహించారు. సంవత్సరకాలంగా మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై ఆడిట్ అధికారులతో తనిఖీ నిర్వహించి ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీవో కుమార్, ఎంపీపీ రేగా కాళిక, ఏపీవో శ్రీనివాస్, ఆడిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తాత్కాలిక వంతెన నిర్మాణానికి సింగరేణి చేయూత



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణంలోని 2వ వార్డు ఇల్లెందులపాడు కాళీమాత గుడి వెనుకబాగంలో గల వంతెన వర్షాలకు కొట్టుకుపోయిన నేపథ్యంలో తాత్కాలిక వంతెన నిర్మాణానికి సింగరేణి ఐరన్‌ను చేయూతగా అందించేందుకు జీఎం అంగీకరించినట్లు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, స్థానిక కౌన్సిలర్ కటకం పద్మావతి పలువురు జీఎం జాన్ ఆనంద్‌ను ఆయన కార్యాలయంలో కలిసారు. ఈ క్రమంలో వంతెన వర్షాలకు కొట్టుకుపోవడంతో వంతెన అవుతలి బాగంలోనే క్రిమిటోరియం జరుగుతున్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతన్నారని ప్రభుత్వం వంతెన నిర్మాణానికి అనుమతులు తెలిపినప్పటికీ టెండర్ ప్రక్రియ పూర్తయ్యి పనులు ప్రారంభమయ్యే వరకు ఆలస్యమవుతుందనే విషయాన్ని జీఎం దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన జీఎం తాత్కాలిక వంతెన నిర్మాణానికి అవసరమైన ఇనుమును అందించేందుకు అంగీకరించినట్లు తెలిపారు. అనంతరం వంతెన కొట్టుపోయిన ప్రాంతాన్ని జీఎం జాన్.ఆనంద్ అధికారులు స్వయంగా వెళ్లి సందర్శించారు. అడిగిన వెంటనే స్పందించి చేయూతకు ముందుకొచ్చిన జీఎంకు ఛైర్మెన్‌తో పాటు కౌన్సిలర్లు సయ్యద్ ఆజాం, కటకం పద్మావతి, అంకెపాక నవీన్‌కుమార్ కృతజ్ఞతలను తెలియజేశారు.

# రోళ్లపాడు చెరువును రిజర్వాయర్‌గా మార్చాలి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: రోళ్ళపాడు చెరువును రిజర్వాయర్‌గా మార్చి సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లెందు ఏజెన్సీ ప్రాంతానికి గోదావరి నీటిని అందించాలని తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రధర్శన నిర్వహించి అనంతరం పాతబస్టాండ్‌లోని ఐతా ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టుతో ఏజెన్సీలోని ప్రతి ఎకరాకు నీరు అందుతుందని ఫలితంగా ఈ ప్రాంతం సశ్యశ్యామలవుతుందని గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అన్నారని పేర్కొన్నారు. రోళ్ళపాడు చెరువును రిజర్వాయర్‌గా మార్చి బయ్యారం చెరువుతో పాటు డోర్నకల్, పాలేరు నియోజకవర్గాలకు నీరందిస్తామని పేర్కొన్నారన్నారు. ప్రజల సొమ్మును ప్రాజెక్టుల పేరుతో కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని అందులో బాగంగానే కాళేశ్వరం కుప్పకూలిందని విమర్శించారు. సీతారామ నీటిని సాధించేంత వరకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకీలీ సంఘం రాష్ట్ర అద్యక్షడు కోటేశ్వర్‌రావు, ఎన్డీ ఖమ్మం-వరంగల్ జిల్లాల ఏరియా కమిటీ నాయకులు గౌని ఐలయ్య, ఆవునూరి మధు, జడ సీతారామయ్య, వెంకన్న, ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, తుపాకుల నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, ముక్తి సత్యం, నాగేశ్వర్‌రావు, రరానూద్దీన్, వెకటయ్య, యాకన్న, పద్మ, రామగిరి, బిక్షం, కె.సారంగపాణి, లింగ్య, నర్సింహారావు, ప్రసాద్, కల్తీ వెకంటేశ్వర్లు, ఎట్టి నరసింహారావు, తోడేటి నాగేశ్వర్‌రావు, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు హెల్త్‌క్యాంపులను నిర్వహించాలి



గుండాల, ప్రభాతవార్త: వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు గ్రామాల్లో హెల్త్ క్యాంపులన ఏర్పాటు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శక రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం గుండాల ప్రాథమిక వైధ్యాధికారికి వినతి పత్రం అందజేశారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్నారని వెంటనే హెల్త్ క్యాంపులను నిర్వహించాలన్నారు. వైద్యశాలలో తేలుకాటు, పాము కాటు మందులను అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరతను భర్తీ చేయాలని, ప్రత్యేకంగా మహిళా వైద్యురాలిని నియమించాలన్నారు. కొడవటంచ గ్రామంలో హెల్త్‌సబ్ సెంటర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. గుండాల మండలంలో ఎవరైనా చనిపోతే పోస్ట్‌మార్టం కోసం ఇల్లెందుకు తీసుకెళ్లాలంటే ఆర్థిక భారం అధికమవుతుందని గుండాలలోనే పోస్ట మార్టం నిర్వహించేలా డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని గుండాల మండల ఆరోగ్య అధికారి మునీశ్‌రెడ్డికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు తాటి రమేశ్; మండల నాయకులు కల్తీ ప్రమోద్, ఆరెం రామా3రావు, కల్తీ పగడయ్య, ఈసం రమేశ్, ప్రభాకర్, భాస్కర్; ప్రసాద్, గిరి, పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక ఉత్తర్వూల అందజేత



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: మెడికల్ అన్‌ఫిట్ కార్మికుల వారసులకు నియామక ఉత్తర్వూలను ఇల్లెందు ఏరియా జీఎం జాన్.ఆనంద్ అందజేశారు. మంగళవారం ఏరియా కార్యాలయం ఆవరణలో వారసులకు ఉత్తర్వూలను అందజేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద సంస్థ సింగరేణిలో ఉద్యోగం రావడం ఎంతో అదృష్టమని వచ్చిన అవకాశాన్ని సద్వినియోం చేసుకుంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. విధులకు గైర్హాజరు కాకుండా అధికారులు, తోటి కార్మికులు ఇచ్చే సలహాలు, రక్షణ సూత్రాలను పాటించాలన్నారు. సంస్థ పురోభివృద్ధికి తోడ్పాటునందిస్తూ కుటుంబాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగనంగా విధుల్లో నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ఉన్నతస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వారసులుగా ఉద్యోగంలో చేరినందున తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పోషించాలని అన్నారు. ఆండ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట ఆర్.జి-3లో విధులు నిర్వహించేందుకు ఉత్తర్వూలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం పర్సనల్ జి.వి.మోహన్‌రావు, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారుల తీరుపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు మండలంలోని వీరాపురంకు చెందిన పోడు రైతులు ఫారెస్టు అధికారుల తీరుపై ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యేను కలిసిన పోడు రైతులు పోడు భూముల విషయంలో అటవీశాఖ అధికారులు తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని పంటల సాగుకు అడ్డంకిగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా తాము పోడు వ్యవసాయంతోనే జీవనం కొనసాగిస్తున్నామని నేడు అటవీశాఖ అధికారుల తీరుతో తమ బ్రతుకులు ఇబ్బందికరంగా మారాయని ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య అటవీశాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని పోడు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్.ఎంపీపీ మండల రాము, ఎంపీటీసీలు పూనెం సురేందర్, బానోత్ రోజా, సోమేశ్, మండల నాయకులు కాకటి భార్గవ్, బానోత్ రాంబాబు, బండి ఆనంద్, సప్పిడి ప్రవీణ్, కాకటి రమేశ్ ఎమ్మెల్యేతో ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లెందులో మొహర్రం సంస్మరణ సభ



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: మొహర్రం నాడు 24ఏరియాలోని స్ట్రంట్ ఇంక్లైన్ గనిలో జరిగిన ప్రమాదంలో మరణించిన అధికారులు, కార్మికులు వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం మొహర్రం సంర్మరణ సభను నిర్వహించుంటుకుంటున్నట్లు ఏరియా జీఎం జాన్.ఆనంద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం 24 ఏరియాలోని స్మృతివనం సమాధుల వద్ద ఉదయం 10గంటలకు సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, కార్మికులు, కార్మిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన ఎస్సైగా నాగుల్‌మీరా ఖాన్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పోలీస్ నూతన ఎస్సైగా నాగుల్ మీరా ఖాన్ బాధ్యతలను చేపట్టినట్లు ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొంటూ 2020వ బ్యాచ్‌కు చెందిన నాగుల్‌మీరా ఖాన్ ఏడూళ్లబయ్యారం, అశ్వారపురం, కొత్తగూడెం-1టౌన్‌లో ఎస్సైగా బాధ్యతలను నిర్వహించారన్నారు. ఇల్లెందు ఎస్సైగా నాగుల్ మీరా ఖాన్ బాధ్యతలను చేపట్టిన నేపథ్యంలో తోటి సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై నాగుల్ మీరా ఖాన్ మాట్లాడుతూ శాంతి భద్రతల రక్షణలో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# గుండాల నూతన ఎస్సైకి సన్మానం



గుండాల, ప్రభాతవార్త: గుండాల పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజమౌళిని బీఆర్ఎ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం బాస్కర్, నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. బుధవారం పార్టీ నాయకులతో కలసి ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిశామని గుండాలలో శాంతి భద్రతల కల్పనకు తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధ టి.రాము, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నిట్ల రాములు, గడ్డం వీరన్న, గుగ్గిల రాంబాబు, తాటి కృష్ణ, గంగాధరి రంగన్న, బొమ్మెర శ్రీను, సతీశ్, గాందెర్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మొద్దులమడలో హెల్త్ క్యాంప్



**అశ్వారావుపేట రూరల్, జూలై 15 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని మొద్దులమడ గ్రామంలో మంగళవారం ఆరోగ్యశిబిరం నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి రాందాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 36 మందికి వివిధ పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. అలాగే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వలను తొలగించి దోమల వృద్ధిని అరికట్టేందుకు సహకరించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో గృహ సందర్శన చేసి దోమల నివారణకు చేపట్టే అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదే విధంగా అశ్వారావుపేటలోని మహాత్మ జ్యోతిరావుపూలే ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీనివాస్, ఆరోగ్య సహాయకులు సత్యనారాయణ, చెల్లమ్మ, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ రికార్డులలో తప్పలను సవరించాలి...

**కామేపల్లి, జూలై 16, (ప్రభాతవార్త) :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా రూ. 2లక్షల వరకు రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని కామేపల్లి మండలం కొండాయిగూడెం మాజీ రైతు కన్వీనర్, మాజీ నీటి సంఘం అధ్యక్షులు యల్లమద్ది అప్పారావు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... ఎన్నికలకు ముందు అనంతరం చేసిన వాగ్దానాలన్నింటిని అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. రైతుబంధు, రైతు భీమా, ఉచిత కరెంటు, ధాన్యం మద్దతు ధరను కూడా పటిష్టంగా అమలు చేయాలని కోరారు. అనంతరం రైతుల రుణాల మాఫీ విషయంలో పట్టాదారు పాసు పుస్తకాన్ని పరిగణలో తీసుకోవాలని, రేషన్ కార్డుతో ముడి పెట్టవద్దని అన్నారు. రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందించాలని, పంటల ఇన్సూరెన్స్, మార్కెట్ సదుపాయం పై దృష్టి సారించాలని కోరారు. రైతుల భూములకు సంబంధించిన రికార్డులలో చోటు చేసుకున్న లోపాలను సవరించాలన్నారు. తద్వారా రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## భద్రతల పరిరక్షణే ప్రజా శ్రేయసే లక్ష్యం: ఎస్సై


**కామేపల్లి, జూలై 16, (ప్రభాతవార్త) :**




ప్రజలు, రాజకీయ పక్షాల నాయకులు, ప్రజా ప్రతినిధులునూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నూతన ఎస్సై బి సాయికుమార్ కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రజలు ముఖ్యంగా రైతులు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, ఘర్షణలకు పాల్పడవద్దని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అక్రమ గంజాయి రవాణా, జూదం సమాచారాను తమకు తెలియజేసే సహకరించాలని కోరారు. గుట్కా, అంబర్ ప్యాకెట్ల విక్రయాలు నేరమన్నారు. చట్టాలకు లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పోలీస్ శాఖకు చెందిన జడల రవి, నూరుద్దీన్, ఆదినారాయణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించండి

**కామేపల్లి, జూలై 16, (ప్రభాతవార్త) :**



కామేపల్లి మండలం పింజరమడుగు పంచాయితీ పరిధిలోని సూర్యతండ, పింజరమడుగు అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం అమ్మ మాట – అంగన్వాడీ బాట నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ, తల్లులు, గర్భినీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కామేపల్లి సర్కిల్ సూపర్వైజర్ వి లలితమ్మ పాల్గొని మాట్లాడుతూ.... రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని తల్లులను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లులు, గర్భినీలు, పిల్లలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శకాల పేరుతో మమ అనిపించే ప్రయత్నం

### -మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**దమ్మపేట, జూలై 16 (ప్రభాతవార్త):**



రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మార్గదర్శకాల పేరుతో మమ అనిపించే ప్రయత్నం చేస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అధికారం చేపట్టగానే రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మాట తప్పిందని మండిపడ్డారు. రైతులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేశారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటలను మర్చిపోయి ఇప్పుడు షరతులు అంటోందని అన్నారు. దీంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్గదర్శకాల పేరుతో రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రుణమాఫీని కొందరికే పరిమితం చేయాలనే ఉద్దేశ ంతో వీటిని కాంగ్రెస్ తెచ్చిందని అన్నారు. దీంతో రుణమాఫీ అమలులలో కాంగ్రెస్ మరోసారి రైతులను మోసం చేసిందని అన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి, ఎన్నికల్లో ప్రగల్బాలు పలికి ఇప్పుడు రోజుకో ప్రకటన చేస్తూ కాలం గడుపుతున్నారని అన్నారు. ప్రజలు వీటిని గమనిస్తున్నారని ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఎటువంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రజలను మరింత చైతన్య వంతులను చేసి రైతుల తరపున తాము పోరాటం చేస్తామని అన్నారు.

## రుణమాఫీ అందరికి వర్తింప చేయాలి



**దమ్మపేట, జూలై 16 (ప్రభాతవార్త):**
ఎటువంటి నిబంధనలు లేకుండా రైతులందరికి కాంగ్రెస్ ప్రభుత్వం రైతురుణమాఫీ వర్తింప చేయాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీ హర్షించదగ్గ విషయమని అన్నారు. పాత పహణీల మీద తీసుకున్న రుణాలు రద్దు చేయాలని, పాత పాస్‌బుక్ల మీద తీసుకున్న రుణాలు రద్దు చేయాలని, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణాలు రద్దు చేయాలని, ఇంట్లో ఇద్దరికి ఉంటే ఇద్దరికి రద్దు చేయాలని, రూ.2,50లక్షలు ఉంటే పై రూ.50వేలు కట్టాలనే నిబంధన తీసివేయాలని అన్నారు. అదే విధంగా రైతు భరోసా వెంటనే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఎండి వలీపాషా, తెలుగు రైతు మండల అధ్యక్షులు గడ్డిపాటి సత్యం, సొసైటీ ఉపాధ్యక్షులు కట్టం ఎర్రప్ప, కణితి లక్ష్మయ్య, సోనం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్‌ను కలిసిన ఆలపాటి



**దమ్మపేట, జూలై 16 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతు సంఘ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయిల్‌ఫెడ్ కార్యాలయంలో ఆయనను కలుసుకున్న ఆలపాటి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ క్రమంలో పామాయిల్ సాగు మరింత విస్తృతం చేయడానికి చర్యలుచేపట్టాలని, పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్‌కు ఆలపాటి వివరించారు. ఈ విషయాలపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ రాఘవరెడ్డి రైతులకు తోడ్పడే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## నేడు దమ్మపేట లో ఉచిత కంటి వైద్య శిబిరం

**దమ్మపేట,ఏజెన్సీ,జులై,16,(ప్రభాతవార్త)**
;నేడు శరత్ మాక్స్ విజన్ ఖమ్మం వారి అధ్వర్యంలో దమ్మపేట మల్కారం రోడ్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు శరత్ మాక్స్ విజన్ వారు తెలిపారు.కంటి సమస్యతో బాధపడుతున్న వారు మండలంలోని ప్రతి ఒక్కరు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమాలు




**దమ్మపేట, జూలై 16 (ప్రభాతవార్త):**
మండలంలోని జమేదారు బంజర, కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మబాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రదర్శనలు నిర్వహించి చిన్నారులను తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని పేర్కొన్నారు. కేంద్రాల లో అందించే పౌష్టికాహారం, నూతన విద్యా విధానంపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో అంగన్‌వాడీ కేంద్రాలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బి సాలమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**దమ్మపేట, జూలై 16 (ప్రభాతవార్త):**
ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ దివాకర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గోపాలపురం, జమేదారుబంజర గ్రామాల్లో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గృహ సందర్శనలో వైద్యాధికారి ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. వర్షాలు పడుతున్న క్రమంలో ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. నీటి నిల్వలు ఉండే కొబ్బరి బోండాలు, టైర్లు, పూల కుండీలను శుభ్రం చేయించారు. ప్రజలను పరిశీలించి ఏమైనా అనారోగ్యం అనిపిస్తే వెంటనే పట్వారిగూడెం పిహెచ్‌సికి రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ కోటేశ్వరి, హెచ్ఇఒ సత్యనారాయణ, హెచ్ఎస్ బషీరుద్దీన్, ఎంపిహెచ్ఎ హజ్రా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని ఇరువురు వ్యక్తులను అన్నం ఫౌండేషన్‌కు అప్పగింత

**కామేపల్లి, జూలై 16, (ప్రభాతవార్త) :**
పొన్నెకల్లు ప్రాంతంలో ఇద్దరు గుర్తు తెలియని మతిస్థిమితం లేని వ్యక్తులు గత కొన్ని రోజులుగా ఆ ప్రాంతంలో తిరుగుచుండగా గమనించిన పొన్నెకల్లు క్రాస్ రోడ్డుకు చెందిన యువకుడు మాలోతు దిలీప్ కుమార్ ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్‌కి సమాచారం ఇవ్వగా మంగళవారం మతిస్థిమితం లేని వ్యక్తులను చేరదీసి కామేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై బి సాయికుమార్ సమక్షంలో ఖమ్మం అన్నం ఫౌండేషన్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది, మాలోత్ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయికి ధీటుగా ఇంటర్ విద్యా బోధన

## ఉన్నత చదువులకు బాసటగా నిలుస్తున్న విద్యాలయం-నిరంతరం కృషితో తీర్చిదిద్దిన ప్రిన్సిపాల్ సిబ్బంది





**కారేపల్లి, జూలై 16, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఇంటర్ విద్య బోధన కొనసాగించడమే కాకుండా ఇంజనీరింగ్ ఎన్ఐటీ పీహెచ్డీ, బీస్సీ నర్సింగ్ వంటి కోర్సులలో విద్యార్థులు తమ ప్రతిభను కనవరుస్తూ సీట్లు సాదించి ఉన్నత స్థానాలు పొందుతున్నారు. 1982వ సంవత్సరంలో ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయిలోనే మంచి గుర్తింపు సాధించడం విశేషం. గతంలో విద్యార్థులకు టాయిలెట్లు లేక పడుతున్న ఇబ్బందులను పోస్టు కార్డు ద్వారా హైకోర్టు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కరింపచేయమే కాకుండా అన్ని ప్రభుత్వ కళాశాలలకు మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించడం కారేపల్లి విద్యార్థులు ఘనతగా చెప్పవచ్చు. ఇంటర్ విద్యకు మంచి గుర్తింపు తేవడమే కాకుండా నేటికి తరగని విలువలతో ఆదర్శంగా నిలుస్తున్న వైనం ఇది. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రముఖ వ్యక్తులుగా గుర్తింపు పొందడమే కాకుండా ఉన్నత ఉద్యోగులుగా దేశ విదేశాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలకు ఆదరణ తగ్గుతున్న క్రమంలో ఈ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న మీటకోటి సింహాచలం కార్యదక్షత అంకితభావం విద్యార్థుల శ్రేయస్సు లక్ష్యంగా సిబ్బంది సహకారంతో చూపిన చొరవ ఫలితంగా నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆదర్శంగా నిలవడం విశేషం. ప్రస్తుతం కళాశాలలో 350మందికి పైగా విద్యార్థులు ఇంటర్ విద్య చదువుతున్నారు. కాలేజీ ఫలితాలను చూసిన క్రమంలో కూసుమంచి, రఘునాథపాలెం, ఖమ్మం రూరల్, కామేపల్లి, టేకులపల్లి ప్రాంతాల నుండి ఈ కాలేజీలో విద్యార్థులు అడ్మిషన్ పొందుతున్నారు. దీనికి ప్రధానంగా అధ్యాపక సిబ్బంది ప్రిన్సిపాల్ శ్రమకు ఫలితం గానే చెప్పవచ్చు. కార్పొరేట్ స్థాయి బోధనకు ధీటుగా కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ క్రమశిక్షణతో బోధించిన ఫలితంగానే ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుంది. కళాశాలకు నిధుల కొరత నెలకొన్న క్రమంలో దాతల సహకారంతో కళాశాల రూపురేఖలను మార్చడమే కాకుండా అవసరమైన మౌలిక వసతులు సమకూర్చడంలో ప్రిన్సిపాల్ సిబ్బంది చొరవ వెలకట్టలేనిది. మాదవరం డోలమైట్ యాజమాన్యం సింగరేణి కాలరీషన సంస్థ ఇలా సహకారంతో విద్యార్థులు కూర్చునేందుకు బల్లల ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాలకు అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ ఎం సింహాచలం సిబ్బంది పనితీరును పలువురు ప్రశంసిస్తున్నారు. అయితే ప్రదానంగా ప్రభుత్వం కూడా విద్యార్థులకు మరిన్ని మౌలిక వసతులు అందించే క్రమంలో నిదులు మంజూరు చేస్తే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



**కారేపల్లి, జూలై 16,, ప్రభాతవార్త :** కారేపల్లి మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని డ్రైనేజీ నీరు రోడ్డుపైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారనే సమస్యలను ఎస్కె గౌసుద్దీన్ గతవారం జిల్లా కలెక్టర్ ముజామిల్ఖాన్కు వినతిపత్రం మంగళవారం అందించారు. ఈ సందర్భంగా స్పందించిన కలెక్టర్ అధికారులను ఆదేశించడంతో కారేపల్లి గణేష్ సెంటర్లో డ్రైనేజీ పూడిక నిర్మాణం చేపట్టారు. మురుగునీరుతో పూర్తిగా నిండిన డ్రైనేజీని జేసీబీ సాయంతో మట్టిని తొలగించి, మురుగునీరు ప్రవాహానికి అంతరాయం లేకుండా చేశారు. త్వరితగతిన స్పందించి డ్రైనేజీ పనులు చేపట్టేలా చేసిన కలెక్టర్కు గౌసుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడుతూ ఏదో రకంగా తమను ఆదుకుంటున్నారని, కాలనీ ప్రజల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను పరిష్కరించేలా చేసిన గౌసుద్దీన్కు స్థానికులు అభినందనలు తెలిపారు.

### అందుబాటులోకి ఏకలవ్య గురుకుల విద్యాలయం



**కారేపల్లి, జూలై 16,, ప్రభాతవార్త :** సింగరేణి మండలం రేలకాయలపల్లి పంచాయతీ పరిధిలో గల తవిసబోడు గ్రామ సమీపంలో ఏకలవ్య గురుకుల విద్యాలయం నిర్మాణం పూర్తి చేసుకొని విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిందని సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాట్లాడుతూ.... ప్రస్తుతం ఏకలవ్య గురుకుల విద్యాలయం తణికెళ్ళ సమీపంలో లక్ష్య ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణం యందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే అక్కడ విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని ఇరుకు గదులతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సరైన వసతులు లేకపోవడంతో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు పరిస్థితులను పరిశీలించినట్లు తెలిపారు. ప్రస్తుతం నిర్మాణం పూర్తి చేసుకున్న ఏకలవ్య గురుకుల విద్యాలయంలో మైనర్ పనులు మినహా తరగతి గదులు విద్యుత్ రహదారులు పూర్తి అయ్యాయని విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. 2సంవత్సరాల క్రితం నిర్మాన పనులు ప్రారంభించిన ఏకలవ్య గురుకుల విద్యాలయం రూ. 35కోట్ల వ్యయంతో పూర్తి అయిందన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు సంబంధిత కాంట్రాక్టర్ బిల్డింగ్స్ ను అప్పగించనున్నట్లు తెలిపారు. అంతే కధా జిల్లా అధికారులు జోక్యం చేసుకొని ఈ విద్యా సంవత్సరంలోని ఏకలవ్య గురుకుల విద్యాలయంలోతరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

### పీక్లీ భౌతిక ఖాయానికి మాజీ ఎమ్మెల్యే నివాళి



**కారేపల్లి, జూలై 16, ప్రభాతవార్త :** కారేపల్లి మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జర్పుల ధోని నాయక్, తల్లి పీక్లీ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మంగళవారం పీక్లీ భౌతికఖాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్లు గుగులోత్ సక్రు, మాలోత్ కిషోర్, ధారావత్ భద్రు, నాయకులు ధారావత్ సక్రు, అజ్మీర వీరన్న, గుగులోత్ తేజ్యానాయక్, అజ్మీర శివనాయక్, గుగులోత్ భగవాన్దాస్, గుగులోత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### పీక్లీకి కాంగ్రెస్ నాయకుల నివాళి

**కారేపల్లి, జూలై 16, ప్రభాతవార్త :** కారేపల్లి మండలం పోలంపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జర్పుల వీరన్న (ధోని) మాతృమూర్తి పీక్లీ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఆమె భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### బ్లీచింగ్ ఫౌడర్ చల్లించిన మాజీ సర్పంచ్ సక్రం నాయక్



**కారేపల్లి, జూలై 16, ప్రభాతవార్త :** గేటు రేలకాయలపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పలు వార్డులలో మాజీ సర్పంచ్ బానోత్ సక్రం నాయక్, మాజీ ఉప సర్పంచన ఈసాల సందీప్ మంగళవారం రోజు నా బ్లీచింగ్ ఫౌండర్ చల్లించారు. పంచాయితీ పరిధిలోని ఉన్న వార్డులలో విషజ్వరాలు ప్రబలకుండా పలు వార్డులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. వర్షాకాలంలో ప్రజలకు డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు రాకుండా బ్లీచింగ్ ఫౌడర్ చల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావు, ఈసాల సందీప్, శంకర్, సురేష్, కేలోత్ బస్సీలాల్, పూనెం శంకర్ పాల్గొన్నారు.

### అమ్మమాట అంగన్వాడి బాట

**వైరా,జులై16,ప్రభాతవార్త:** మధిర ప్రాజెక్ట్ కెనాల్ 1, 8 అంగన్వాడీసెంటర్లలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సిడిపివో ధనమ్మ, మున్సిపాలిటీ చైర్మన్ జైపాల్, సెక్టార్ సూపర్వైజర్ మాలతి ఆధ్వర్యంలో చిన్నారులకు అమ్మమాట అంగన్వాడీ బాట నిర్వహించారు. ధనమ్మ మాట్లాడుతూ అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ఈ నెల16వ తేదీ వరకు అంగన్వాడీ సెంటర్లలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా అంగన్వాడీ టీచర్స్ పి.అనిత, అన్నపూర్ణ, రాధ, సుజాత, మనీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాందాస్నాయక్




**వైరా,జులై16,ప్రభాతవార్త:** వైరా పట్టణానికి చెందిన అక్కిశెట్టి రవితేజ, ప్రియాంక దంపతుల కుమార్తె నిహాన్య మొదటి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఎమ్మెల్యే మాలోతు రాందాస్నాయక్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డినడ, కట్ల సంతోష్, దార్న రాజశేఖర్, మల్లు రామకృష్ణ, కమీషనర్ వేణు, ఎస్సై భాగ్యరాజు, లయన్స్క్లబ్ ప్రతినిధులు, కాపా మురళీకృష్ణ, వుండ్రు శ్యామ్బాబు, లగడపాటి ప్రభాకర్, చింతలపూడి వెంకటేశ్వరరావు, టీఆర్ ఎస్ పార్టీ నాయకులు కట్టా కృష్ణార్జునరావు, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జిల్లా కోఆప్షన్ మెంబర్ లాల్మహ్మద్, పమ్మి అశోక్, మిట్టపల్లి నాగి, చింతనిప్పు రాంబాబు, దార్న రాజశేఖర్, పాల్గొన్నారు.

### జ్యూట్బ్యాగ్లు పంపిణీ



**వైరా,జులై16,ప్రభాతవార్త:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు శ్రీకాంత్ తోటకూర ఆధ్వర్యంలో లగడపాటి చెంచయ్య జ్ఞాపకార్థం లయన్ లగడపాటి ప్రభాకర్రావు, లక్ష్మీరాజ్యం 6వ వారునడ కౌన్సిలర్ ఆర్థిక సహాయంతో 6వ వార్డులోని ప్రజలు అందరికి రూ.30వేలు విలువైన జ్యూట్బ్యాగ్లను అందించారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి చెప్పి జ్యూట్బ్యాగ్లు అందరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్బాబు,జెడ్సి వుండ్రు వరలక్ష్మి, లగడపాటి కృపావతి, కాపా గోపాలరావు, సెక్రటరి జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, సూర్యదేవర శ్రీధర్, జాలా మహాలక్ష్మి, దేవభక్తుని రవీంద్ర, చెరుకూరి శ్రీనివాసరావు, వైరా లయన్స్క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, గూడపాటి సూర్యం, ఏపూరి రాజారావు, దేవభక్తుని విజయలక్ష్మి, మీరాబీ, ఉప్పలయ్య, శ్రీరామనేని వీరస్వామి పాల్గొన్నారు.

## కప్పలబంధం రోడ్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలు



*కల్లూరు, జులై 16, ప్రభాతవార్త*

కల్లూరు మేజర్ గ్రామ పంచాయితీ కప్పలబంధం రోడ్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కల్లూరు మేజర్ గ్రామ పంచాయితీ ఈఓతో పాటు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శిష్యులు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్, బొల్లం ఉపేందర్ గౌడ్, మేకల సాంబశివరావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో నూతన విద్యాబోధన



*కల్లూరు, జులై 16, ప్రభాతవార్త*

అంగన్‌వాడీ కేంద్రాలలో నూతన విద్యా విధానం ద్వారా బోధన జరుగుతుందని రెండు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ కల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ సంధ్యారాణి అన్నారు. కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ 1, 2, లోకవరం 2 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో మంగళవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో సంధ్యారాణి మాట్లాడుతూ 2024-2025 విద్యా సంవత్సరం నుంచి అంగన్‌వాడీ కేంద్రంలో నవీకరించిన పూర్వ విద్య సిలబస్‌తో రూపొందించిన విధానంలో బోధనకు శ్రీకారం చుట్టామన్నారు. చిన్నారులకు క్రమ శిక్షణతో కలిగిన నూతన విద్యావిధానంతో పాటు వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బోధన ఉంటుందని, తల్లులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శ్రీలక్ష్మి, విజయలక్ష్మి, లక్ష్మి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## 15 బెటాలియన్ కమాండెంట్‌గా చటర్జి





*సత్తుపల్లి, జూలై 16, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలం, గంగారం 15వ గిరిజన బెటాలియన్ కమాండెంట్‌గా పిజెపిసి చటర్జిని నియమిస్తూ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ జితేందర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సాధారణ బధిలీల్లో భాగంగా డిజిపి ఈ బధిలీల ప్రక్రియ ప్రారంభించడంతో చటర్జీ గంగారం బెటాలియన్ కమాండెంట్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పని చేసిన బెటాలియన్ అధనపు కమాండెంట్ పి. వెంకట రాములు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చటర్జికి స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బెటాలియన్‌లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న అధికారులు మర్యాధపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్‌సహాయ దళాదిపతి కమాండెంట్ రంగారెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈశ్వరిని సన్మానించిన డా. మట్టా

*సత్తుపల్లి, జూలై 16, ప్రభాతవార్త:*

కిష్టారం సొసైటీ వైస్ చైర్మన్‌గా తాటి ఈశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికవడంతో సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ తాటి ఈశ్వరి, మోహన్‌రావులను శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, పింగలి శామ్యుల్, చందు, కమల్ పాషా తదితరులున్నారు.

## జక్కంపూడిని పరామర్శించిన బిక్కసాని

*తల్లాడ, జులై 16, ప్రభాతవార్త*

అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని కాంగ్రెస్ నాయకులు దిరిశాల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ దుండేటి వీరారెడ్డి, అన్నెం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా జక్కంపూడి సోదరుడు చంద్రశేఖర్‌ను, ఆయన కుమారుడిని ధైర్యంగా ఉండాలని బిక్కసాని కోరారు.

## కార్యదర్శుల బదిలీల ప్రక్రియ పూర్తి




*కల్లూరు, జులై 16, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని 13 గ్రామాలకు చెందిన కార్యదర్శులు నూతనంగా కల్లూరు మండలంకు బదిలీపై వచ్చారు. వీరు రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నట్లు ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ సురేష్‌బాబు తెలిపారు. చంద్రుపట్లకు లక్ష్మణరావు, చిన్నకోరుకొండికి గొల్లపూడి మహేష్, కొర్లగూడెంకు రాంప్రసాద్, లింగాలకు నున్నా చంద్రశేఖర్, ముచ్చారంకు కటికి శ్రీనివాసరావు, నారాయణపురంకు నరసింహారావు, పేరువంచకు కందుల రాజు, పోచారంకు అమర్లపూడి సుధారాణి, తాళ్ళూరు వెంకటాపురంకు షేక్ ఎజాజ్, యజ్ఞనారాయణపురంకు యాదగిరి శ్రీను, ఎర్రబోయినపల్లికి షేక్ సైదులు తదితరులు నూతనంగా ఆయా గ్రామపంచాయితీలలో బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టనున్నట్లు ఎంపిడిఓ, ఎంపీఓలు తెలిపారు.

## పనికిమాలిన ప్రజాపాలన

### - పని మానుకొని పడిగాపులు...

*- చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకోని అధికారులు...*



*కల్లూరు, జులై 16, ప్రభాతవార్త*

కల్లూరు ఎంపిడిఓ కార్యాలయం నందు కల్లూరు మండలంలో చిన్నకోరుకొండి సుమారు 22 కిలోమీటర్ల దూరం నుండి వ్యవసాయ పనిరోజులు అవ్వడంతో రోజు కూలి చేసుకునే ప్రజలు కూలి నష్ట పోవడం జరుగుతుందని, ఉచిత కరెంటు లేక, ఉచిత గ్యాస్ ఆప్షన్ లేక, ఆఫీసుల చుట్టూ తిరగడం జరుగుతుంది. ప్రజాపాలన అప్లికేషన్లు అవగాహన లేని కంప్యూటర్ ఆపరేటర్లతో చేయించడం వలన పేద ప్రజలు ఇబ్బందులకు గురవడం జరుగుతుంది. దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని మండల ప్రజలు, ఎంపిడిఓకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా గాని ప్రయోజనం లేకుండా పోయిందని, దీనిపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

*పెనుబల్లి, జులై 16, ప్రభాతవార్త*



అమ్మ మాట - అంగన్‌వాడీ బాట అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని లంకపల్లి, లంకపల్లి సర్కిల్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా గర్భిణీలకు బాలింతలకు, పిల్లలకు అందేటటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి రెండున్నర సంవత్సరాల నిండిన ప్రతి చిన్నారిని అంగన్‌వాడీకి పంపించేలా వారిని తీసుకువచ్చే బాధ్యత అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తీసుకోవాలని సూపర్‌వైజర్ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా లంకపల్లిలో అమ్మ మాట - అంగన్‌వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి సర్కిల్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## మండలంలో ఉచిత ఆరోగ్య శిబిరాలు



*తల్లాడ, జులై 16, ప్రభాతవార్త*

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బాలపేట, అన్నారుగూడెం, గొల్లగూడెం, రెడ్డిగూడెం, కొత్త వెంకటగిరి, తెలగవరం, లక్ష్మీపురం, కలకొడిమ గ్రామాలలో మంగళవారం వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. వర్షాకాలంలో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, గోపి, మహేష్‌కుమార్, విజయ్, నీష్మ, హెల్త్ సూపర్‌వైజర్లు కొత్తా పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ తల్లి ఆలయంలో అభిషేకం

*తల్లాడ, జులై 16, ప్రభాతవార్త*



తల్లాడలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో మంగళవారం ఆషాఢమాసం సందర్భంగా అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మైసమ్మ తల్లి విగ్రహాన్ని అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు లగడపాటి నెహ్రూ, లగడపాటి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## 11 మంది పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

*తల్లాడ, జులై 16, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శులు 11 మందికి బదిలీలు అయ్యాయి. గత ఐదు సంవత్సరాల నుండి కార్యదర్శులుగా పనిచేస్తున్న వారు కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, కొణిజర్ల మండలాలకు బదిలీ అయ్యారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో గత పదమూడు సంవత్సరాల నుండి అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ దస్తగిరి మల్లారం యూపిఎస్‌కు బదిలీ అయ్యారు.

## బేతాళుడు వేషధారణలతో ప్రదర్శన



*కల్లూరు, జులై 16, ప్రభాతవార్త*

మొహరం పండుగ సందర్భంగా కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఒక రోజు ముందు బేతాళుడు వేషదారణతో గ్రామంలోని పురవీధులలో ఉత్సాహంగా, ఉల్లాసంగా సందడి చేస్తూ డప్పు వాయిద్యాలతో నృత్యాలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రదర్శనగా తిరిగారు. ఈ సందర్భంగా వారు మొహరం పండుగ ప్రత్యేకతను చాటుతూ తెలియపరుస్తూ గ్రామంలో ప్రత్యేకతను చాటారు. ఈ సందర్భంగా పెద్దకోరుకొండి, కప్పలబంధం తదితర గ్రామాలలో ఈ వేషధారణ ప్రదర్శన కార్యక్రమం పురవీధులలో సాగింది. ఈ కార్యక్రమంలో హసేన్‌సాహెబ్, మైబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గిడ్డంగులను రైతులకు అందుబాటు తీసుకువస్తా

## -రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడి
## -పైనంపల్లి వద్ద గజమాలతో రాయలకు ఘనంగా స్వాగతం
## -భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న రాయల నాగేశ్వరరావు

***నేలకొండపల్లి, జూలై 16 ప్రభాతవార్త:*** ప్రభుత్వ గిడ్డంగులను రైతులకు అందుబాటు లోకి తీసుకు వస్తానని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా రాయల నాగేశ్వరరావు పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఖమ్మం జిల్లాలోకి మంగళవారం





అడుగు పెడుతున్న వేళ్ళ జిల్లా సరిహద్దుల లోని పైనంపల్లి గ్రామం వద్ద ఆయనకు కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు క్రేన్ సహాయంతో గజమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. రాయల నాగేశ్వరరావుకు మహిళలు కుంకుమ దిద్ది, మంగళ హారుతులు ఇచ్చారు. అనంతరం పైనంపల్లి నుంచి ముదిగొండ మండలం లోని వెంకటాపురం గ్రామం వరకు జరిగిన భారీ బైక్ ర్యాలీలో కాంగ్రేస్ శ్రేణులతో పాటు రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అంతకు ముందు పైనంపల్లి గ్రామం వద్ద రాయల నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ రైతు బిడ్డగా తాను రైతులకు అందుబాటులో ఉండి రైతాంగానికి సేవలు అందిస్తానని ఆయన చెప్పారు. నూతన గిడ్డంగులు నిర్మించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. తన పై ఎంతో నమ్మంకంతో ఇంతటి పదవిని ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు, జిల్లా మంత్రులకు ఆయన కృతజ్ఞతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ పాలేరు నియోజకవర్గం బ్లాక్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, డాల్డా చైర్మన్ కొర్లకుంట



నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి మెంబర్ మీసా ముత్తయ్య, బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, మండల కాంగ్రేస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, ఆరెకట్ల గురవయ్య, నంబూరి రమేష్, బొలినేని వెంకటేశ్వర్లు, చిన్నానాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పది మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు బదిలీ

***నేలకొండపల్లి, జూలై 16 ప్రభాతవార్త:*** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామ పంచాయతీ కార్యదర్శుల బదిలీల ప్రక్రియలో భాగంగా నేలకొండపల్లి మండలం లోని 10 మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు బదిలీ అర్హత పొందారు. ఒకటి, రెండు రోజులలో వీరందరికి బదిలీ ఉత్తర్వులు అందే అవకాశం ఉందని తెల్సింది. నేలకొండపల్లి మండలం నందు 32 గ్రామ పంచాయతీలు ఉండగా కొరట్లగూడెం, ఆరెగూడెం, అమ్మగూడెం, శంకరగిరితండా, అనాసాగరం, పైనంపల్లి, బుద్దారం, ముజ్జుగూడెం, నాచేపల్లి, కొంగర గ్రామ పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. కొరట్లగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి బుర్రా లింగరాజు రఘునాధపాలెం మండలం లోని రాముడితండా గ్రామ పంచాయతీకి, ఆరెగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి కట్టెకోల రామారావు చింతకాని మండలం లోని రేపల్లెవాడ గ్రామ



పంచాయతీకి, అమ్మగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగుల కోటేశ్వరరావు ముదిగొండ మండలం లోని మల్లారం గ్రామ పంచాయతీకి,

శంకరగిరితండా గ్రామ పంచాయతీ కార్యదర్శి కోట శ్రీను కూసుమంచి మండం లోని రాజుపేటబజార్ గ్రామ పంచాయతీకి, అనాసాగరం గ్రామ పంచాయతీ కార్యదర్శి పెంటి సత్యనారాయణ తిరుమలాయపాలెం మండలం లోని చంద్రుతండా గ్రామ పంచాయతీకి, పైనంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి అమరగాని ప్రసాదు కూసుమంచి మండలంలోని కేశవాపురం గ్రామ పంచాయతీకి, బుద్దారం గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్.ఇబ్రహిం ఖమ్మం రూరల్ మండలం లోని కనగిరిపాడు గ్రామ పంచాయతీకి, ముజ్జుగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్ కొణిజర్ల మండలం లోని తనికెళ్ళ గ్రామ పంచాయతీకి, నాచేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్.నాగమణి కూసుమంచి మండలం లోని మునిగేపల్లి గ్రామ పంచాయతీకి, కొంగర గ్రామ పంచాయతీ కార్యదర్శి వై.శంకర్‌బాబు రఘునాధపాలెం మండలం లోని కలకోట గ్రామ పంచాయతీకి బదిలీ అయ్యారు. త్వరలో బదిలీ ఉత్తర్వులు రానున్నాయి. బదిలీ అయిన గ్రామ పంచాయతీ కార్యదర్శుల స్దానాలలో మరొక పది మంది కార్యదర్శులు కొత్తగా ఆయా గ్రామ పంచాయతీ లలో కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టాల్సి ఉంది.

# ఎరువులను సరైన పద్దతిలో వినియోగించండి

## -వీడియో కాన్ఫరెన్స్‌లో సైంటిస్ట్ శ్రీదేవి వెల్లడి-ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయశాఖ అధికారులు

***నేలకొండపల్లి, జూలై 16 ప్రభాతవార్త:*** ఎరువులను రైతులు సరైన పద్దతిలో తగిన మోతాదులో వినియోగించి ఖర్చులు తగ్గించుకుని అధిక పంట దిగుబడి సాధించాలని ఆర్ఏఆర్ఎస్ తోర్నాల ప్రిన్సపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్.శ్రీదేవి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సైంటిస్ట్ శ్రీదేవి మాట్లాడుతూ భాస్వరం ఎరువులను దుక్కిలో మాత్రమే వేయాలని, నత్రజని, పొటాష్ ఎరువులను దుక్కిలోను, పై పాటుగా కూడా వేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర,

నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి



దేశబోయిన అరుణకుమారి, ఏఇవోలు ఎం.రామ కృష్ణ, బి.శిరీష, బి.శశిరేఖ, ఐ.ఉదయ్‌కిరణ్, బి.వెంకటేష్, ఏ.అరవింద్, వివిద గ్రామాల రైతులు పాల్గొన్నారు. అనంతరం, ఫెర్టిలైజర్ ఇన్స్‌పెక్షన్‌లో భాగంగా నేలకొండపల్లి, చెరువుమాధారం, మంగాపురంతండా గ్రామాలలోని ఎరువుల దుకాణాలను కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచ ంద్ర, మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి తనిఖీ



చేసారు. రైతులకు ఎమ్మార్పీ ధరకు మాత్రమే ఎరువులను అమ్మాలని, పివోఎస్ మిషన్ బిల్లు పుస్తకం, ఫిజికల్ బ్యాలెన్స్ సమానంగా ఉండాలని వారు ఎరువుల దుకాణం యజమానులకు తెలిపారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## రైతులు అందరికి రుణమాఫీని వర్తింప చేయాలి: బ్రహ్మయ్య

***నేలకొండపల్లి, జూలై 16 ప్రభాతవార్త:***



రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని రైతులు అందరికి వర్తింప చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య డిమాండ్ చేసారు. మంగళవారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ కార్యాలయం నందు విలేకరులతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ గతంలో వ్యవసాయ పాస్‌బుక్కు లేకుండా పహణీ ద్వారా బ్యాంక్‌లలో రుణాలు తీసుకున్న సన్న,చిన్నకారు,బడుగు, బలహీన వర్గాల రైతులకు కూడా రుణమాఫీని వర్తింప చేయాలని ఆయన అన్నారు. బ్యాంక్‌ల ద్వారా రుణాలు పొందిన రైతుల జాబితాను గ్రామాలలో ప్రదర్శించాలని, రేషన్‌కార్డు నిభందనలు లేకుండా భూమి ద్వారా వ్యవసాయ రుణం పొందిన రైతులకు, వ్యవసాయ పెట్టుబడుల కోసం బంగారు ఆభరణాలు బ్యాంక్‌లో పెట్టి రుణాలు పొందిన రైతులకు కూడా రుణమాఫీ వర్తింప చేయాలని ఆయన తెలిపారు. అలాగే, చారిత్రాత్మకంగా, పర్యాటకంగా ప్రసిద్ది చెందిన భక్తరామదాసు జన్మస్దలమైన నేలకొండపల్లి గ్రామం వద్ద నేషనల్ హైవే పైకి వాహనాలతో ప్రయాణించేందుకు కనెక్షన్ ఇవ్వాలని ఉన్నం బ్రహ్మయ్య డిమాండ్ చేసారు. లేనిఎడలు పెద్దఎత్తున ఆంధోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు, కుక్కల సామేలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీఫ్‌న చేయాలి

**టీఎస్ టీటీఎఫ్ ర్త్రాష అధ్యక్షులు బానోతు వీరు నాయక్**



***కామేపల్లి, జూలై 16, ప్రభాతవార్త :*** ఇటీవల బదిలీ అయి రిలీఫన కానీ ఎస్‌జిటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీఫన చేయాలని తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అద్యక్షులు బానోత్ వీరు నాయక్ మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా సంఘ సమావేశలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న పాఠశాలల్లో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండే విధంగా చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఫోస్టులు అప్‌లోడ్ చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాద్యాయుల ఫోస్టులు మంజూరు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం ప్రకటించాలని అన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ, పాఠశాల పరిశుభ్రత చేయుటకు స్కావెంజర్లను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర నాయకులు లావుడ్యా రాందాసు, లింగనాయక్, కిషన్ రాథోడ్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పాపాలాల్, కామేపల్లి మండల అధ్యక్షులు మాలోత్ రమేష్, నాయకులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.